Reg No. 1116

యునైటెడ్ కెమికల్ డైమండ్ వర్క్స్
ప్యాక్టరీ మధురరోడ్డు తిరుచినాపల్లి
కార్యాలయము 129. పెద్దబజారు తిరుచినాపల్లి.
చంద్రా క్వాలిటీ వజ్రములు
అచ్చదనములకు ప్రసిద్ధి చెందినవి
సమ్యక్కైన నీకరాటు
అన్నివూళ్లలో సరాయివ్యాపారులవద్ద దొరకును
మోతి R. శ్రీరాములు శెట్టి M.S. కృష్ణమూర్తి శెట్టి ప్రొప్రయిటర్లు N. ఆదినారాయణ శెట్టి N. రంగరాజులు నాయుడు.

ఆంధ్రపత్రిక
Founder : K. NAGESWARA ROW
VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, MONDAY, 7-8-1944 No 108
విడిపత్రిక ఒకఅణా.

316093

ఆగస్టు 9-వ తేదీన కాంగ్రెస్‌వాదులనుసరింపవలసిన కార్యక్రమం

జపాన్ యుద్ధ మహా మంత్రిమండలి

టోకియో రేడియో ప్రకటిన

లండను, ఆగస్టు 5: జపాన్ యుద్ధమహా మంత్రిమండలి ఒకటి యేర్పాటైందని టోకియో రేడియోలో ప్రకటించారు ప్రజలందరికి ఆయుధాలు సప్లయి చేయవలెనని ఒక ప్రయత్నం ఆరంభమైనది. 1944 మార్చి మాసంలో 12-50 సంవత్సరాలలోపు వయసు గల పురుషులను 12.40 లోపు వయసుగల స్త్రీలను యుద్ధ యత్నంలోకి సమీకరించడమైనది యుద్ధావసర వ్యవహారాన్ని మంచి పద్ధతిగా చేసెద మని ప్రధానమంత్రి చక్రవర్తియెదట ప్రమాణంచేసెను.

నాకా ఉపమంత్రిగా ఓకొస్థానే ఇనోయే నియమింపబడెనని కూడా టోకియో రేడియో ప్రకటించింది.

జర్మన్ యూదులు టర్కీలోనే వుంటారు

అంకారా, ఆగస్టు 5: ఇప్పటికి 170 మంది జర్మనులు స్థానిక జర్మను కౌలనీ నుండి స్వదేశం తిరిగి వెళ్లారు. జర్మన్ యూదులు, నాజీలు కాని జర్మనులు, (టర్కీలో ఉద్యోగులైనవారు) ఇక్కడే వుండి పోతారని తెలుస్తున్నది. బ్రిటన్ ఒత్తిడి మూలాన జర్మనీతో టర్కీ తెగతెంపులు చేసుకోటంలేదని నేడు 'ఈవెనింగ్' పత్రికలో వ్యాఖ్యానించారు. రాయిటర్.

గాంధిమహాత్ముని సూచనలు

ఒక్క బొంబాయిలో మాత్రం ప్రత్యేక ఉత్సవం

సేవాగ్రామ్, ఆగస్టు 5:

ఆగస్టు 9 వ తేదీన కాంగ్రెసువారి విధులను గూర్చి వివస్తూ గాంధీజీ ఈ క్రింది సూచనలను చేస్తున్నారు: —

ఆగస్టు 9 వ తేదీన ఏం చెయ్యాలి. అని యెందరో కాంగ్రెసువారు నన్ను అడుగుతున్నారు. భారతి స్వాతంత్ర్య పోరాటంలో ఆ రోజుతో నూత్న అధ్యాయం ప్రారంభం. 1942 ఆగస్టు 9 వ తేదీన ప్రభాతంగా అంతర్వీక్షణ చేసుకుందామనీ, పరిష్కారానికి సంప్రదింపులు జరుపుదామనీ అనుకున్నాను. కాని ప్రభుత్వం వారే కారణమనండి లేదా అదివిధివైపరీత్యమనండి సాధ్యపడలేదు ప్రభుత్వానికి పిచ్చెత్తింది. వారిని జూచి కొందరు ప్రజలకుగూడా పిచ్చెక్కింది. విధ్వంసకచర్యలకు పూనుకున్నారు. కాంగ్రెసుపేటా నాపేరిటా ఎన్నో విపరీతాలు జరిగినయి ఎల్లప్పుడూ నేను కాంగ్రెసు అభిప్రాయాన్ని ప్రస్ఫుటం చెయ్యలేనని నాకు తెలుసు. నా అహింసను కాంగ్రెసువారు లక్షలు ఖండిస్తారు. కాంగ్రెసు కార్యసంఘం ఒక్కటే న్యాయంగానూ, నిజంగానూ, కాంగ్రెసు ప్రతినిధి నని చెప్పుకోదగిన సంస్థ.

విధ్యుక్తధర్మం

దేశసేవలో నాతల నెరసింది. పెద్ద వాణ్ని గనుక రెండుమాటలు చెబుతాను. వాటిని సూచనలుగా కాంగ్రెసువారు తీసికోవచ్చు. ప్రజాబాహుళ్యంపై శాసనోల్లంఘనం ప్రస్తుతం ప్రారంభించలేమని నే నిదివరకే చెప్పాను. బాహుళ్యంగా ఉద్యమానికి ఉపక్రమించడం వేరు. ఆత్మగౌరవాన్ని, స్వేచ్ఛా వర్తనాన్ని రక్షించుకోవటానికిని వ్యక్తులు గైకొనే చర్య వేరు. ఈసందర్భంలో బుద్ధికి ఏది ఉత్తమమని తోస్తే అల్లా ప్రవర్తించవచ్చు. ఈసార్వజనిక సర్వకాల ధర్మానికి, విధికి ఒకరి అనుమతితో పనిలేదు. ఎవరి బుద్ధి వారికి ప్రమాణమౌతుంది. ఏ సందర్భాల్లో ఈవిధివర్తిస్తుందో నొక ఒక ప్రకటనలో నేను వివరించే వున్నాను.

కాని వచ్చే 9-వ తేదీ ఒక్క ప్రత్యేక ప్రాధాన్యం కలిగినరోజు. కాంగ్రెసు ప్రయోజనాన్నిగూర్చి, నా ప్రయోజనాన్ని గూర్చి చాలా దురభిప్రాయాలు వ్యాపించి వున్నాయి. సాధ్యమైనంతవరకు తప్పించటానికి సాధ్యపడే ప్రమాదాలు సంభవించకుండా చూడాలి. అందువల్ల అన్నిచోట్లా గూడా (ఒక్క బొంబాయిలో తప్ప) ఆరోజున పోలీసులేమైనా ప్రత్యేక నిషేధాలు తెచ్చిపెట్టితే వాటిని తృణీకరించవద్దని నాహితవు.

ఆత్మనిగ్రహం

బొంబాయి వాసులు ఏంచెయ్యవలసిందీ మేమురుకు ఇదివరకే చెప్పాను. దాన్ని పునశ్చరణ చెయ్యదలచుకోలేదు. నేను బొంబాయినే ఎందుకు ఎన్నుకున్నానంటే అది నాకు తెలిస్తే అందుబాటులో వుంటుందని. పైగా ఆగస్టు చరిత్రాత్మకసమావేశంగూడా అక్కడే జరిగింది. ఏం జరిగినా దాన్ని లాంఛనమాత్రంగానే పరిగణించాలి ఏ జరగకుండానే ఆత్రంవుండటం సహజం. తుమార్వాంగూడా - అయితే కొంత నిగ్రహం అవసరం. ఆత్మనిగ్రహం దేశానికి మంచిది. ప్రతివ్యక్తీగూడా, స్త్రీగాని, పురుషుడుగాని, ఎంత దుర్బలులైనా, తన ఆత్మగౌరవానికి, స్వేచ్ఛకు తానే సంరక్షకుడనని మానవకుటుంబం గ్రహించిందంటే నా పని పూర్తి అవుతుంది. వ్యష్టివిరోధానికి యావత్ప్రపంచం యెదురైనా, ఈ రక్షణ వుండితీరుతుంది. ప్రదర్శనా స్నేర్పరచేవారికి ప్రజాసహకారం ఎంతకరకూ వుందో తెలుసుకోవటానికి యిది చిహ్నప్రాయమైన కార్యక్రమం. మంచి కట్టుబాటు, శకునము అలవాటు పడితేనేగాని, పూర్తిగా అహింసా మార్గాన్నే 40 కోట్ల ప్రజలు ముక్తిరాదు. ఆ కట్టుబాటు ఒకరు చెబితే వచ్చేదికాదు లోపలినుంచి పుట్టుకరావాలి. అట్టి శకునలేని అహింస పట్టి బాహ్యాడంబరమే కాగలదు

2 వ పేజీ చూడుడు

50 సం॥ కృషి 4 సం॥ గోలతో వృథా కారాదు

వార్ధా, ఆగస్టు 5: డా॥ముఖర్జీగారుహిందూమహాసభాధ్యక్షులు నేడు మధ్యాహ్నం గాంధీగారిని దూచినపుడు రాజగోపాలాచారిగారి ముస్లిము రాజీసూచనలను తీవ్రంగా విమర్శించిరి. మనోరంజనచౌదరి, రాజగోపాలాచారిగారు గాంధీ-ముఖర్జీ చర్చల సమయమున హాజరయియుండిరి.

1940 నుండి 42 వరకు గాంధిగారు హరిజనపత్రికలో ఇండియావిభజన కేవలమాత్రం ఒప్పుకోలాదని రాసిన వ్యాసాలన్నీ ముఖర్జీగారు ఎత్తియాపని. బెంగాలు జేశపటములను ప్రత్యేకంగా తాను తయారుచేసినవి చూపి, రాజాజీసూచన లంగీకరించినచో బెంగాలులో ఎట్లు అంతఃకలహములు ప్రబలిపోవునో సూచించిరి.

50 సం॥లుగా దేశైక్యతకు చేసిన కృషి నాలుగేండ్ల ముస్లిముల పకిస్తానుగోలకు లొంగిపోయి నాశనంచేయరాదని ముఖర్జీగారు విలేఖరితో నన్నిరి. విడబడే హక్కు భాషలనుబట్టి ఉండాలిగాని మతాలనుబట్టి ఉండరాదనిరి.

డా॥ శ్యా॥ ముఖర్జీగారు లేపు కలకత్తాకు పోవుచున్నారు. (యు. ప్రె)

8 తేదీ ప్రయాణ

సర్ తేజబహదూరు శ్రీప్రకాశగారు 8 వ తేదీన రానున్నారు.

బుల్లాభాయి దేశాయిగారు 4 తేదీ బొంబాయి విడిచి గాంధిసద్దకు బయలుదేరిరి.

తూర్పుప్రష్యాలో రష్యన్ ప్రవేశం

లట్వియాలో జర్మన్‌సేనల తీవ్రప్రతిఘటన



లండన్, ఆగస్టు 5: విర్బాలెన్ వద్ద కొద్దిగా ఉత్తరంలో తూర్పుప్రష్యా సరిహద్దులోకి చొచ్చుకొనివచ్చిన సోవియటులబలం తోభీకరపోరాటం సాగుతోందని జర్మన్ ఓఫర్సీస్ వార్తాసంఘం శనివారంనాడు ప్రకటించెను.

విర్బాలెన్ (విర్బాలిస్) రైల్వేస్టేషను కౌనాస్, కొనిగ్సుబర్గులమధ్యపోయేప్రధాన రైల్వేమార్గాన తూర్పుప్రష్యాకు ఒకమైలు దూరంలో ఉంది. ఆపేరుగల గ్రామము రైలుస్టేషనుకు 8 మైళ్లలో కలదు.

దక్షిణపోలెండులోని సైన్యం కార్పేతియన్ కొండల అడుగుభాగాలవద్ద దాడులు సాగిస్తూ స్ట్రబ్‌నదిని దాటి అదేపేరుగల పట్టణంమీదికి దండెత్తిరవని మార్షల్ స్టాలిన్ ప్రకటన దెబ్బతోంది.

కార్పేతియనులవద్ద స్ట్రాజ్ అనుముఖ్యమైన రైల్వే పట్టణాన్ని ఎర్రసైన్యం వశపరచుకొన్నట్లు వేరొక సోవియటు ప్రకటన దెలిపెను.

జర్మను ప్రకటన

జర్మను ప్రకటన యిలా దెబ్బపుచున్నది: కార్పేతియను కొండలవద్దగా, విస్తులానది మలుపులోను అనేక శత్రుదాడులను జర్మనులు వెనువెంటనే తిరుగగొట్టిరి మిలెక్ ప్రాంతంలోను వార్కా అగ్నేయమును మాత్రమే సోవియట్లు కొద్ది ప్రదేశము గెలువగలిగిరి. బుగ్‌నది మెమెల్ మధ్య భాగంలో బియాలిస్టాక్, సౌడేన్ ప్రాంతాల యిరువైపులా శత్రువు దెబ్బతీసెను. జర్మనదళాలు భీకరముగా ఎదిరించి శత్రుదాడులను నిలువరించెను. శత్రువు చొచ్చుకొని వాగలిగిన కొన్ని స్థలాలలో యింకా ఉగ్రమగు పోరాటం సాగుతోంది. టియాలిస్టాక్ పశ్చిమాన రష్యనులు పెద్దగా విజృంభిస్తున్నారు.

జర్మనులకు చక్రబంధం

నేటికి ఎర్రసైన్యం తూర్పు ప్రష్యాకు అతిసమీపంలోకి వచ్చియున్నది. జర్మనీ యీశాన్యమునుండి వచ్చిన ఆదనపు జర్మను బలాలు తమ స్వదేశం కనుకూలపు మేరలలోనే చుట్టు ముట్టబడినవి.

మార్షల్ కోనివుసేనలు, యిక్కడికి 300 మైళ్లి దక్షిణాన సైలేషియాకు 80 మైళ్ల దూరంలో మాత్రమే ఉన్నవి. కార్పేతియనులలో రష్యన్ బలాలు హంగేరియనులతో సహాయంకరముగా పోరాడుచున్నారు. లాట్వియా రంగంలో జర్మనులు ఎర్రసైన్యానికి తీవ్రప్రతిఘటన నొసగుచున్నారు. సోవియటు సాయుధదళాలు నేటికి విస్తులానదిని దాటి క్రాకోకు యీశాన్యాన 40 మైళ్ళ దూరము వెళ్ళియున్నయి. ఈ సేనలు దక్షిణ జర్మనీ సరిహద్దుకు 80 మైళ్లలో ఉన్నయి. విస్తులానదితీరాన స్థావర మేర్పరుచుకొన్న సోవియటు దళాలు

2 వ పేజీ చూడుడు

'ఇంటగెలిచి రచ్చగెలువు'

ఒక నీగ్రోసేనాని ప్రకటన

లండన్, ఆగస్టు 5: ముందు అమెరికా సైన్యంలో జాతి విద్వేషభావం సమసిపోతే, పిదప ప్రపంచశాంతికి సోపానం ఏర్పడగలదని రెండవ రంగంలో పనిచేసే ఒక నీగ్రోసేనాధిపతి జనరల్ డేనిస్ నేడొక ప్రకటనలో తెలియజేసెను. ఇది జరగనినాడు మిత్రమండలి, జపాన్ జర్మనీ తదితర దేశాలు కలిసి శాంతియుతంగా మనగల ప్రాపంచిక వ్యవస్థా నిర్మాణం దుర్లభమని ఆయన అభిప్రాయం. (రాయిటర్)

తూర్పుప్రష్యాలో రష్యన్ ప్రవేశం

లట్వియాలో జర్మన్‌సేనల తీవ్రప్రతిఘటన

లండన్, ఆగస్టు 5: విర్బాలెన్ వద్ద కొద్దిగా ఉత్తరంలో తూర్పుప్రష్యా సరిహద్దులోకి చొచ్చుకొనివచ్చిన సోవియటులబలం తోభీకరపోరాటం సాగుతోందని జర్మన్ ఓఫర్సీస్ వార్తాసంఘం శనివారంనాడు ప్రకటించెను.

విర్బాలెన్ (విర్బాలిస్) రైల్వేస్టేషను కౌనాస్, కొనిగ్సుబర్గులమధ్యపోయేప్రధాన రైల్వేమార్గాన తూర్పుప్రష్యాకు ఒకమైలు దూరంలో ఉంది. ఆపేరుగల గ్రామము రైలుస్టేషనుకు 8 మైళ్లలో కలదు.

దక్షిణపోలెండులోని సైన్యం కార్పేతియన్ కొండల అడుగుభాగాలవద్ద దాడులు సాగిస్తూ స్ట్రబ్‌నదిని దాటి అదేపేరుగల పట్టణంమీదికి దండెత్తిరవని మార్షల్ స్టాలిన్ ప్రకటన దెబ్బతోంది.

కార్పేతియనులవద్ద స్ట్రాజ్ అనుముఖ్యమైన రైల్వే పట్టణాన్ని ఎర్రసైన్యం వశపరచుకొన్నట్లు వేరొక సోవియటు ప్రకటన దెలిపెను.

జర్మను ప్రకటన

జర్మను ప్రకటన యిలా దెబ్బపుచున్నది: కార్పేతియను కొండలవద్దగా, విస్తులానది మలుపులోను అనేక శత్రుదాడులను జర్మనులు వెనువెంటనే తిరుగగొట్టిరి మిలెక్ ప్రాంతంలోను వార్కా అగ్నేయమును మాత్రమే సోవియట్లు కొద్ది ప్రదేశము గెలువగలిగిరి. బుగ్‌నది మెమెల్ మధ్య భాగంలో బియాలిస్టాక్, సౌడేన్ ప్రాంతాల యిరువైపులా శత్రువు దెబ్బతీసెను. జర్మనదళాలు భీకరముగా ఎదిరించి శత్రుదాడులను నిలువరించెను. శత్రువు చొచ్చుకొని వాగలిగిన కొన్ని స్థలాలలో యింకా ఉగ్రమగు పోరాటం సాగుతోంది. టియాలిస్టాక్ పశ్చిమాన రష్యనులు పెద్దగా విజృంభిస్తున్నారు.

జర్మనులకు చక్రబంధం

నేటికి ఎర్రసైన్యం తూర్పు ప్రష్యాకు అతిసమీపంలోకి వచ్చియున్నది. జర్మనీ యీశాన్యమునుండి వచ్చిన ఆదనపు జర్మను బలాలు తమ స్వదేశం కనుకూలపు మేరలలోనే చుట్టు ముట్టబడినవి.

మార్షల్ కోనివుసేనలు, యిక్కడికి 300 మైళ్లి దక్షిణాన సైలేషియాకు 80 మైళ్ల దూరంలో మాత్రమే ఉన్నవి. కార్పేతియనులలో రష్యన్ బలాలు హంగేరియనులతో సహాయంకరముగా పోరాడుచున్నారు. లాట్వియా రంగంలో జర్మనులు ఎర్రసైన్యానికి తీవ్రప్రతిఘటన నొసగుచున్నారు. సోవియటు సాయుధదళాలు నేటికి విస్తులానదిని దాటి క్రాకోకు యీశాన్యాన 40 మైళ్ళ దూరము వెళ్ళియున్నయి. ఈ సేనలు దక్షిణ జర్మనీ సరిహద్దుకు 80 మైళ్లలో ఉన్నయి. విస్తులానదితీరాన స్థావర మేర్పరుచుకొన్న సోవియటు దళాలు

2 వ పేజీ చూడుడు

'బర్మారంగంలో మిత్రసేనల అద్భుతవిజయములు'

మిట్కినాపతనం : స్టిల్వెల్‌సేనాని సమీక్ష

క్యాండి, ఆగస్టు 5: జనరలు స్టిల్వెల్ గారు పత్రికా ప్రతినిధుల సభలో ఇండో బర్మా యుద్ధగూర్చి యీక్రింది వివరాలు తెలిపిరి. మిత్రసేనలు గొప్ప విజయాలవల్ల శత్రుసేనలు చాలా చిందరవందర అయిపోయెను. అయినప్పటికి శత్రువును మొండిగా పోరాడగల శక్తి లేకపోలేదు. ఈ సంవత్సరము యీ రంగంలో 50 వేల జపాను సైనికులు హతులైరి. జపానువారు మొదట బెంగాలు ఆసాము రైల్వే ఉద్దేశించి జెపామి సమీపించిరుపుడు నాకు కొంత కలవరం కలిగెను. గాని వారు కొహిమా చేరుటకు ఒక నెల రోజులు పట్టినపుడు నా మనస్సులోని భయం తగ్గెను. ఉత్తర బర్మాలో విజయంవల్ల మనకు గొప్ప లాభాలు కలిగినవి. మిట్కినా ఆక్రమించిన మిత్రసేనలు ఉత్తరమున చైనావండి వస్తున్న చైనీయదళాలతో త్వరలో కలుసుకునే అవకాశమున్నది. యిట్టి విజయాలు సాధిస్తూ మనం భూమార్గానవే త్వరలో రంగుకు చేరగల్గుదుమనే ఆశయం కలుగుచున్నది.

శత్రుసేనలు బర్మా సరిహద్దు చేరాయి

మణిపూరు రంగంలోని శత్రుసేనలు కొన్ని వారాలబాటు నిరంతరముగా ఉపసంహరించి యిప్పటికి అన్ని చోట్లలో బర్మా సరిహద్దుకు అనతిదూరములోను మణిపూరు రోడు ఉప్రల్ ప్రదేశాలు విడనాడి సరిహద్దుకు కొన్ని మైళ్లవరకు ఉపసంహరించియున్నయి.

పాలెల్‌టామూ రస్తాన మనఘాటికి నిలువలేక శత్రువులాము చేరువరకు తగ్గియున్నాడు. టిడ్డిం రోడ్డులో శత్రువులు సరిహద్దుకు 20 మైళ్లలో నున్నారు.

మిట్కినా ప్రాముఖ్యత

అసోసియేటెడ్ ప్రెస్ యుద్ధచిలేఖరి శ్రీయన్ రాజామణి గాంధీలు దెలుపుచున్నారు. ఉత్తరబర్మాలో అతిపెద్ద పట్టణమైన మిట్కినా గురువారం మధ్యాహ్నం చైనా అమెరికానేల వశమైనది. అక్కడ శత్రు నిరోధం పూర్తిగా అంతమయ్యెను. మిట్కినా ఆక్రమింపబడినందువల్ల యిక్కడి మిత్రసేనలు ఉత్తరమున చైనావండి వస్తున్న చైనా సేనలకు 50 మైళ్ల లోనున్నవి. మిట్కినాలో 2 మంచి విమానాశ్రయాలు కలవు. మధ్య బర్మాపైన విమానదాడులు జరుపుటకు యీ విమానాశ్రయాలు ఉపయోగపడును. ఇక్కడనుండి విమానాల ద్వారా చైనాకు సప్లయిలుకూడా కొంతవరకు సులువుగా చేరవేయవచ్చు. ఇదివరకే యిక్కడికి సమీపంలోని కామెయింగు మోగాంగు పట్టణాలు మనవారు ఆక్రమించారు. ఆ. ప్రె.

బ్రిటనీలో మిత్రరాజ్యసేనలు

రోమెల్‌సేనానికి గొప్పసంకటం కలిగింది

న్యూయార్కు, ఆగస్టు 5: సెంట్ సెవెర్ అడవిని అమెరికనుదళములు శత్రునిశ్శేషం చేసినవని అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి తెలియజేస్తున్నాడు. ఇక్కడ ముఖ్యమైన మందుసుండు సామగ్రి పరికరముల గిడ్డంగులను జర్మనులు కలిగివుండిరి. బ్రెస్కీకి ఈశాన్యాన 5 మైళ్లలో గల సెంట్ పాయ్ అనే పట్టణాన్ని మిత్రరాజ్యసేనలు వశపరచుకున్నవి. మేనిల్ జిల్బర్టులో అగ్రసైనికదళము లున్నవి.

విల్లెర్స్‌బోకేజ్ రంగంలో బ్రిటిషు అగ్రదళములు లెహోమ్ గ్రామాన్ని ఆనివున్న ఓర్నెనది ప్రాంతానికి చేరుకున్నవి. తురీ హార్కోర్టు పట్టణానికి ఈ ప్రాంతం ఉత్తరాన వున్నది.

రోమెల్ సంకటం

ఫ్రాన్సు యుద్ధం తర్వాత మళ్లీ ఇక్కడ బ్రిటనీలో అతివిషమస్థితి ఏర్పడింది. రోమెల్ బహు సంకటపడుతున్నాడు. అతడు ఈ రంగం నిడివినా జనక్కు, వెనక్కు మరల వలసేవస్తున్నది. బ్రిటనీ రేవులు మిత్రరాజ్య హస్తగతమైనవా, సేనావాహినికి దండిగా సప్లయిలు వచ్చి పడతవి.

ఈ ద్వీపకల్పం దిగువన జర్మనులు తమ సేనలను వృద్ధిచేస్తున్నారు. ఇక్కడి నుంచి పారిస్ వెళ్లే త్రోవలో ఎక్కడ జర్మనులు అగుపడారో తెలియదు. ఈ వరకే ఒక అమెరికనుసైన్యం పారిస్ వెళ్లే ఒక మంచి మిలిటరీ రహదారిలో ఫౌజెరే పట్టణానికి ఆవల దూసుకపోతున్నది.

కేన్ వైపు నైరృతిన జర్మనులు క్రమబద్ధంగా మరలిపోతున్నారు. త్రోవలో అమితంగా మందుగుండులు మాటి వెళ్లుకున్నారు. వైర్ ప్రాంతంలో జర్మనుల ఎదురుదాడు లన్నీ భగ్నమైనవి. ఇప్పటికి, ఆరంభదినము నాటికంటె రెండింతలుగా క్రింది గడ్డపై అమెరికన్ టాంకుదళాలు ప్రదేశాన్ని ఆక్రమించినవి. నాంటేసు 55 మైళ్ల దూరంలో ఈ దళము లుండినవని కడపటివార్త.

మాయెనె నదినిదాటి, మాయెనె పట్టణానికి దక్షిణాన రెండు మైళ్లదూరంలో

2 వ పేజీ చూడుడు

'అనుకూల పరిస్థితుల కల్పించండి'

వివిధవర్గాలకు జిన్నాగారి విజ్ఞప్తి

ఇతర అల్పసంఖ్యాకులకు హామీ



లాహోర్, ఆగస్టు 5: గాంధి - జిన్నా సమావేశానికి అనుకూలమైన స్నేహభావాన్ని, సామరస్యాన్ని పెంపొందిస్తూ, సమావేశం అయ్యేదాక, ఎల్లాంటి వివాదాలు, విరుద్ధప్రకటనలు, నిర్గుణాలు చెయ్యరాదని జిన్నాగారు ఇవాళ పత్రికాప్రతినిధుల సమావేశంలో అన్నిమతాల వారికి, అన్నిపార్టీలవారికి, అన్నిపత్రికలకూ విన్నపం చేశారు.

గాంధిగారి సప్తసూత్రప్రణాళికను గూర్చి జిన్నాగారిల్లా తెలిపారు. ఈప్రాతిపదికనేమూలబీజంగా చేసుకొని ఇప్పటి రాజ్యాంగాన్ని చుట్టబెట్టేసి, కొత్తరాజ్యాంగాన్ని సృష్టించవచ్చు. పుత్తరోత్తరావిపత్తుల కలగబోయే ఫలితాలుగూడా గుర్తుంచుకోవాలి. అయితే ఈరాజ్యాంగాన్ని అంతంచేస్తే కొత్తరాజ్యాంగంవస్తే పాకిస్తాన్ మాట ఏమిటి అన్నశంకవుంది"

రాజాజీకోర్కె

వైస్రాయి తన ప్రత్యేకాధికారాలను ఇకముందు వినియోగించవలె. ఇకముందు చలాయించరాదు రాజగోపాలాచారిగారంటున్నారు. అంటే కొంచెమించుమించు క్రిప్సుప్రతిపాదనకు పోరున్నా మన్నమాట. అంటే ప్రస్తుత రాజ్యాంగంలో ప్రవేశించి వెంటనే ప్రభుత్వాన్ని నడపాలని అర్థమౌతోంది.

'మాసమావేశం'

ఇక మాసమావేశం విషయం మనం ఇదివరకు చర్చించిన విషయాలేమన్నా సాగాలంటే ముందు హిందూ ముస్లిం సమస్య పరిష్కారం కావాలి. అందుకోసం నేనూ గాంధీగారు త్వరలోనే సమావేశమౌతున్నాం. అందువల్ల నేనిప్పుడే మీ చెప్పకుండా వుండటం భావ్యం. వాటినిగూర్చి నన్ను మీరు చర్చించమంటారనిగూడా అనకోవు దేశాన్ని విభజించటానికి గాంధీజీ ఇప్పుడు వప్పుకున్నారన్న ఒక్క ముక్కచెపితే సరిపోతుంది. ఇల్లాంటి పరిస్థితులలో మా సమావేశం అయిపోయేదాక, అన్నిమతాలవారు, పార్టీలవారు, పత్రికలవారు, అందరు నాయకులూ వివాదాంశాల లేపకుండా స్నేహాన్ని, సామరస్యాన్ని పెంపొందించటానికి, ప్రశాంతవాతావరణం నేర్పరచాలని విన్నవిస్తున్నాను. హిందూ-ముస్లిం జాతుల పుత్తమశ్రేయాన్నెంచి మాచేతనైనంత చెయ్యటానికి అవకాశం ఇవ్వవలసిందనీ విన్నవిస్తున్నాను. ఆపథంలో మన చిరమనోరథమైన

2 వ పేజీ చూడుడు

ముస్లింలుకూడా ఇండియాను తమమాతృదేశంగా ఎంచాలి

డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీగారి ఉద్బోధ

వర్ధా, ఆగస్టు 5: "ఇండియాను చీల్చివేసినంతమాత్రాన సాంఘిక సమస్య పరిష్కారం కాదు. అవిభాజ్యమగు ఐకమత్యంగల స్వతంత్రభారతదేశమునే కోరి పాకిస్తానుకి ప్రతికూలంగా నుండే వారందరిని హిందువులు, ముస్లిములు, సిక్కులు, క్రైస్తవులందరి జాతీయశక్తులను యిందు కేంద్రీకరించాలి" అని డా॥ శ్యామప్రసాద ముఖర్జీగారు శనివారం రాత్రి బహిరంగ సభలో ఉపన్యసించుచు చెప్పిరి. సభకు డా॥ మాంజీగారు అధ్యక్షత వహించిరి.

ముస్లిములకు ఒక్కొక్క సౌకర్యం యిస్తూవుంటే యింకా ఎక్కువ అడుగుచున్నారు. కాంగ్రెసువైఖరియు, కమ్యూనలు అవార్డు ముఖ్యంగా బెంగాలునకు వినాశకరంగా నున్నవి. అచట పాకిస్తాను ఇస్లాము రాజ్యం అనులలో నుంది. కాంగ్రెసువారు జిన్నాను సంతృప్తిపరచదలచిన కొలది అతను బిర్రబిగుస్తున్నాడు. ఇండియాను విభజింపమని యిపుడు కోరుచున్నాడు.

ఇండియాను విభజింపరాదని మహాత్మ గాంధీగారే హరిజను పత్రికలో యెన్నిసార్లో వ్రాసిరి. (అనివాటిని ముఖర్జీగారు సభలో చదివిరి) అల్పసంఖ్యాకుల మతవిజ్ఞానహక్కులన్నింటికి రక్షణ లొసంగటకు సిద్ధంగా నున్నాము కాని, మతాన్నిబట్టి స్వయం నిర్ణయాధికారం ఒసంగటకు ఒప్పుకోము. పకిస్తాను అనగా బెంగాలునకు ఆర్థిక రాజకీయ వైజ్ఞానిక నాశనమన్నమాట. ముస్లిములు కూడ ఇండియాను తమ మాతృదేశంగా నెంచాలి

గాంధిజీతో సంప్రతింపు

సేవాగ్రాం, ఆగస్టు 5: డా॥ శ్యామప్రసాదు ముఖర్జీగారు నేడు 90 నిముసాలు మహాత్మా గాంధీగారితో చర్చించిరి. రాజాజీ సూచనలపైతమ అభిప్రాయములను, డా॥ సమర్థించిరి, బెంగాలువి అభిప్రాయములను తెలిపిరి.

తరువాత ముఖర్జీగారు రాజగోపాలాచారిగారితో 1½ గంటలు చర్చించిరి.

ముఖర్జీగారు అన్నివివరములతోను తమవాదమును బోధపరచిరని మహాత్ము డనెను

జర్మనీ-ఇండియా

ఇండియాలో జర్మనీ ప్రచారం

లండన్, ఆగస్టు 5: ఇండియాలో జర్మనీ ప్రచారం సాగుతోందని ఆ దేశపు రేడియో ప్రకటించెను. ఇండియాలో ఆ ప్రచారం ఎట్లు సాగుతోందో తెలియదు

హోమ్యో పతిక్
మందులు
భారత్ హోమ్యోఫార్మశీ
పోస్టు బాక్సు-88. లక్నో.
ఆంధ్రజిల్లాలకు ఏజంట్లు:
Dr. E. Ramagopala Rao,
సిటీ హోమియోస్టోర్సు,
గుడివాడ (కృష్ణాజిల్లా)

కావలెను

ఆంధ్రదేశమం దన్నిచోట్ల సుప్రసిద్ధమైన Soda washing Commercial Alkali Horse Brand, అమ్ముటకు ఏజంట్లు కావలెను. Apply:-Balantram Industries, Rajahmundry.

సమర్థులగు ట్రావెలింగు ఏజెంట్లు కావలెను. 1. అనంతపురం, బళ్లారి, కర్నూలుప్రాంతములకు 2. గంజాము, జయపూరుస్టేటు, ఉత్తరవిశాఖప్రాంతములకు. మరా:-రు 250 లు క్యావడిపాజిట్టు చేయగల వారే దరఖాస్తుచేసుకొనవలెను. సెలజీతం రు 30 లు, రోజుబత్తా రు 1/8/-, ట్రావెలింగు అలవెన్సు ప్రత్యేకము. వివరములకు మానేజరు త్రిలింగ్ ట్రేడింగు కంపెనీ, గాంధీనగర్, బెజవాడ.

నోటీసు

ఒంగోలు ఎలెక్ట్రిక్ సప్లయి కంపెనీ లిమిటెడ్, ఒంగోలు.

ఈ కంపెనీ అష్టమ వార్షిక సాధారణ సమావేశము 1944 సం॥ ఆగస్టు 4 వ తేదీన అడ్జరన్ కాబడినది. మరల ఆ సమావేశము 1944 సం॥ ఆగస్టు 11 వ తేదీ ఉదయం గం॥ 9 లకు ఒంగోలులో కంపెనీ రిజిష్టర్డు ఆఫీసునందు జరుగునని యందుమూలకముగా కంపెనీవాటాదారులకు తెలియజేయడమైనది

ఒంగోలు, 4-8-44 | డి.వి.ఎన్.రావు, టి.జయరాం, మానేజింగు ఏజంట్లు, ఇంజనీర్లు, ది ఒంగోలు ఎలెక్ట్రిక్ సప్లయి కంపెనీ లిమిటెడ్.

ప్రకటన

కోటవురట్లయెస్టేటు రిజిష్టరుగారితో

హైకోర్టు As 332/1937 రులో రాజీనామా అగ్రిమెంటు ప్రకారం సదరు రిజిష్టరుగారి వల్ల యేలూరు తాలూకా జమీందారీ గ్రామములైన 1 శనివారపేట, 2 పినకడిమి 3, South దొండపాడు గ్రామములు 11-7-1944 తేదీ నుండి మాకు స్వాధీనం కాబడివున్నవి గనుక ఇంతేటనుంచి సదరు గ్రామములలో సంబంధించిన యావత్తు అమట్లు మావే గాని సదరు కోటవురట్ల ఎస్టేటు రిజిష్టరుగారివి గాని, యితరులకు గాని యే విధమైన సంబంధము లేదని ఇందుమూలముగా సర్వత్రా తెలియపర్చడమైనది.

శ్రీ రాజా ఇనుగంటి రాజగోపాల వెంకట నరశింహారాయినింగారు, బహద్దర్ జమీందారుగారు ఆఫ్ ప్రక్కిలంక వగయిరా యస్టేట్లవారు.

శనివారపేట, 31-7-1944.

మనవి

కొనితము వగయిరాలకునూ, కొన్ని వస్తువులకునూ ధరలు విపరీతముగా పెరిగిపోవుటచే మా గ్రంథములకునూ, కొన్ని మందులకునూ 1-8-44 తేదీ నుండియు ధరలను అధికము చేయవలసివచ్చినదని సవినయముగ మనవి చేయుచున్నారము.

డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు,
రాజమండ్రి. (M. S. M. Ry.)

రాజా స్నో

మొటిమలు లేకుండాచేసి ముఖలావణ్యము పెంపొందించును.

రాజాస్నో హెయిర్ ఆయిల్

మెదడుకు చల్లదనము చేకూర్చును. పట్టువంటి మెత్తని కురులను పెంచును.

భిక్షమెత్తుకొను స్త్రీకి కఠినశిక్ష

(స్వకీయవిలేఖరి)

విశాఖపట్నం, ఆగస్టు 2: నడుపూరి యెర్రమ్మ అను భిక్షమెత్తుకొను ఒక స్త్రీ ఆమె స్వగ్రామమగు పరవాడ 22 శేర్ల బియ్యం తీసికొనిపోవుచుండగా రేమనింగ్ పెట్రోలువారు పట్టుకొని కేసుపెట్టిరి. సదరుకేసును స్థానిక ఎడిషనల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు శ్రీ డి. సూర్యనారాయణగారు మొన్నటిరోజున విచారించి యెర్రమ్మకు మూడువారముల కఠినశిక్ష నొసంగుచు తీర్పుచెప్పిరి.

సెలవులేనిదే వెళ్లిపోయినందుకు కఠినశిక్ష

స్థానిక ఏ. ఆర్. పి. పైర్ సర్వీసులో పనిచేస్తున్న ఒకనితండ్రికి జబ్బుగా ఉన్నట్లు ఉత్తరంరాగా అధికారులను సెలవు అడిగినను యిచ్చవలదుగ సెలవులేకుండా యింటికి వెళ్లిపోయినాడని కేసుపెట్టగా స్థానిక ఎడిషనల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు మొన్న విచారించి ముద్దాయికి 2 మాసములకఠినశిక్ష విధించెను. స్థానిక సెంట్రల్ జైలులో ముద్దాయి శిక్ష ననుభవించుచున్నాడు.

రేషనింగ్ కేసులు

తండ్రి, కొడుకులిద్దరు చెరియొక రేషన్ కార్డులూరకు అప్లయిచేసినారను నేరముపై సయ్యద్ ఖాదర్ వలీ, సయ్యద్ అబ్దుల్ హమీద్ అను యీయిరువురను విచారించి కొడుకును వదలిపెట్టి తండ్రికి 25 రూపాయల జుర్మానా లేక ఒక నెలరోజులు శిక్ష విధించుచు స్థానిక ఎడిషనల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు తీర్పుచెప్పెను.

తెనాలిపట్టణ విద్యార్థి కాంగ్రెసు కార్యవర్గ సమావేశము

తెనాలి, ఆగస్టు 2: పై సంఘముయొక్క కార్యవర్గ సమావేశము 1-8 44 తేదీన పట్టణవిద్యార్థికాంగ్రెసు కార్యాలయంలో కె. యు రావుగారి అధ్యక్షతను జరిగింది.

గుంటూరుజిల్లా విద్యార్థి కాంగ్రెసు డెలిగేట్లసభ తెనాలిలో జరుపుటకు ఏకగ్రీవముగా తీర్మానించుచున్నారు.

తెనాలిపట్టణ విద్యార్థులకు కంట్రోలు రేటుకు కాగితము తాలూకా హైస్కూలు స్టోర్సుద్వారా తగినంత సప్లయి చేయించమని స్కూలు అధికారులను కోరుచు తీర్మానించుచున్నారు.

కార్యవర్గపు తెన్నికలు

తెనాలి పట్టణ విద్యార్థి కాంగ్రెసు సభ్యుల సమావేశము జూలై 31 వ తేదీన యం. నారాయణరావుగారి అధ్యక్షతను జరిగి ఈ క్రిందివారిని కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నుకున్నారు.

ప్రధాన కార్యదర్శి కె. యు. రావు, సహాయ కార్యదర్శి, యం. నారాయణరావు, కోశాధిపతి, కె. యు. చౌదరిగార్లు 13 మంది సభ్యులుగూడా ఎన్నుకోబడిరి.

వెలువోలు సీతారామయ్యగారు

తెనాలితాలూకా అమృతలూరు వాస్తవ్యులు శ్రీ వెలువోలు సీతారామయ్యగారి పేరోలు మరి ఒక నెలరోజులవరకు పొడిగింపబడినది. (స్వ. వి.)

శ్రీ కొరటాల ప్రకాశరావుగారిపై కేసు

తెనాలి, ఆగస్టు 2: తెనాలి తాలూకా ప్యాపర్రు వాస్తవ్యులు శ్రీ కొరటాల ప్రకాశరావుగారిపై ఇంటర్నమెంటు ఆర్డరును అతిక్రమించారనే నేరం విషయమై అడిషనల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటుగారు విచారించి ఇండియా రక్షణచట్టం 26 శెక్షన్ 1 వ క్లాజు సబ్ క్లాజు 4 ప్రకారం సదరు ప్రకాశరావుగారిపై నేరము ధ్రువపరచుచు 10 8-44 తేదీకి వాయిదా వేసిరి

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం

జూలై 12 వ తేదీన ఘంటశాలలో సమావేశమైన ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం కార్యవర్గం రైతుసంఘ ప్రధానమగు సభ్యులను చేర్చుచుగడువు జులై 31 వ తేదీగా నిర్ణయించెను. కాని చాలామంది ఈ గడువును పొడిగించవలసిందిగా కోరుటచే, సెప్టెంబరు 15 వ తేదీ వరకూ పొడిగించవలసైనదని రాష్ట్రసంఘం కార్యదర్శి నన్నపనేని వెంకటసుబ్బయ్యగారు ప్రకటించుచున్నారు.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, అగస్టు 5

న్యూయార్కు ప్రత్తి: అక్టోబరు	21.14/21.14	డిసెంబరు 20 95/20-95
జనవరి 20.83 / 20 83	మార్చి 20 75 / 20-76	మే 20 56/20-56
జులై 20-36/20 36	మిడ్లింగ్ హోజరు 21-89	
అక్టోబరు (గరిష్టధర)	21.15	
(కనిష్టధర)	21-05	

అక్టోబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం పెం	21 09
నిన్న ,,	21 10

అ. భా. వేరుసెనగ వ్యాపారస్తుల సభ

భారతదేశమంతకూ స్థిరపద్ధతిగా జేరం కంట్రాక్టులు

(స్వకీయ విలేఖరి)

బొంబాయి, ఆగస్టు 3: అఖిలభారతవేరుసెనగ వ్యాపారస్తుల మహాసభ నేడు బొంబాయిలో సమావేశమైనది. ఇండియాప్రభుత్వపు ఆరోగ్యశాఖా భూములశాఖా అడిషనలు సెక్రటరీ యగు సర్ ఫిరోజు ఖారేఘాటుగారు అధ్యక్షత వహించారు.

ఇంపీరియలు వ్యవసాయ పరిశోధనశాఖా వైసు చెయిర్మనను ఇత్యాదులగారున్నూ వేరుసెనగపండే రాష్ట్రములలోని సంస్థానములలోని వ్యవసాయపరిశోధక డైరెక్టరులున్నూ వేరుసెనగ వ్యాపారస్థుల ప్రతినిధులున్నూ కృష్ణాజిల్లాలోని వేరుసెనగ మిల్లుల యజమానుల సంఘము తరపు ప్రతినిధులున్నూ హైదరాబాదులోని వేరుసెనగమిల్లు ఆసాముల ప్రతినిధులున్నూ మదరాసులోని దక్షిణఇండియా వాణిజ్యమండలి ప్రతినిధులున్నూ, బెజవాడలోని ఆంధ్ర వాణిజ్యమండలి ప్రతినిధులున్నూ, బెజవాడలోని నూనెగింజల వ్యాపారమండలి ప్రతినిధులున్నూ సభకు విచ్చేసిరి.

గత 40 సంవత్సరాల నుండియు యీ దేశములో వేరుసెనగ పంట వృద్ధియగుచున్నది. ప్రపంచములోని వేరుసెనగలో సగం వంతు యీ దేశంలో ఉత్పత్తి అవుతోంది.

ఈ దేశంలో యిపుడు వేరుసెనగ పుట్టి 1 కి రూ 80 లు చొ॥ అమ్ముడవుతున్నది. ఆంధ్రరాష్ట్రం, కర్నాటకం, నైజాం, ఖాందేష్ ప్రాంతములలో ముఖ్యంగా వేరుసెనగ పంట పైరగుచున్నది.

వేరుసెనగకాయను రైతులవద్ద నుండి వర్తకులు కొనుక్కునేటప్పుడు చేరం కంట్రాక్టు మరతులను వ్రాసికోవలెను. వేరుసెనగ ఆరిపోయి ఎండిపోయినప్పుడు దానిలోని చెమ్మతగ్గిపోవును అందువల్ల తూకంతప్పుగ. తూకం తప్పుదలకు ఎంతతూకం మినహాయించుకోవలెనో విషయమై ప్రభుత్వమువారు ఆలోచిస్తున్నారు.

కృష్ణాజిల్లాలోని వేరుసెనగ మిల్లుల ఆసాముల సంఘముతరపున ప్రతినిధిగా యీ సభకు విచ్చేసిన నరసింగరావుగారు యీ విషయమై సభలో వాదించారు. సరకు కొనేవారి విషయమై ఆలోచించారేగాని, సరకు అమ్మేవారి గిట్టుబడినగూర్చి ఆలోచించుటలేదని నరసింగరావుగారు చెప్పిరి. వైరు పండించేవారు చరువుగాని రైతులు. వారి లాభనష్టములను వారి క్షేమమునుగూడా గమనించవలెనన్నారు. వేరుసెనగ ఆరుదలవల్ల తూకం తప్పుదల ఎంత ఉండునో లెక్కకట్టుటకు ఒక యంత్రసాధనము కనిపెట్టబడెను. ఈ తూకం తప్పుదల విషయంలో ఎంత మినహాయింపు ఉండవలెనో ప్రభుత్వమువారే నిర్ణయించి దేశమంతటను ఏకరీతిగా కొన్ని కంట్రాక్టు మరతులను నిర్ణయించుట శ్రేయస్కరము.

ప్రభుత్వవ్యవహార ప్రచార గ్రంథమండలి

సాలుకు 1 లక్షరూపాయిల ఖర్చు

ఢిల్లీ, ఆగస్టు 3: ప్రజాసేవ చేసెడి నాయకులకున్నూ, పబ్లికు వ్యవహారముల గూర్చి తెలిసికొనగోరువారికిన్, గ్రామస్థులకొరకును, బడిపిల్లలకును ప్రభుత్వ వ్యవహారములగూర్చిన విషయ వివరములు తెలియుచుండుట కొరకై యీ యుద్ధము జరిగినంతకాలము సాలుకు ఒకలక్ష రూపాయిలు ఖర్చుచేసి అనేక చిన్నగ్రంథములను పరంపరగా ప్రచురించుచుండుటకై ఇండియాప్రభుత్వ ప్రచారక శాఖవారు పూనుకొనుచున్నారని తెలియుచున్నది

ఇండియాలో రైలు ఇంజనుల తయారు

(స్వకీయవిలేఖరి)

ఢిల్లీ, ఆగస్టు 5: బ్రాడ్ గేజికి పనికివచ్చెడి పెద్దసైజు రైల్వే ఇంజనులను తయారుచేసెడి వర్కుషాపు ఇండియాలో కచవ్వరాశ్రద్ధ గవర్నమెంటు ఏర్పాటు చేయుదురని తెలియుచున్నది అటువంటి బ్రాడ్ గేజి ఇంజనులనే తయారుచేయుటకు మరొక వర్కుషాపు తాతానగరులో ఏర్పాటుచేయదలంచి యున్నారు. తాతానగరులో గవర్నమెంటువారి వర్కుషాపు ఒకటి ఉన్నది. దానినే గవర్నమెంటువారు తాతా కంపెనీవారికి ఒప్పగింపదలంచియున్నారు. తాతా కంపెనీతో ఒడంబడిక కుదిరినయెడల యుద్ధం జరిగినంతకాలం తాతా కంపెనీవారే యీ వర్కుషాపులో బ్రాడ్ గేజి ఇంజనులను తయారుచేస్తారు. ఒడంబడిక షరతులను గూర్చి రాయబారములు జరుగుచున్నవి ఒడంబడిక ఏర్పాటు జరుగవలసినే సత్వరముతో తాతా కంపెనీవారు పనికూడా ప్రారంభించుచున్నారు.

మాచ్‌ఖండు ప్రాజక్టు

మదరాసు అడ్వైజరు కటకం పోవుట

మదరాసు, ఆగస్టు 5: మాచ్‌ఖండు హైడ్రో ఎలక్ట్రికు స్కీముగూర్చి ఒరిస్సా ప్రభుత్వంతో ఒడంబడికగూర్చి చర్చించుటకై మదరాసు గవర్నరు అడ్వైజరు జి. డబ్ల్యు. స్టీన్సీగారును, స్పెషలు డెవలపుమెంటు ఆఫీసరు ఎస్. జె. కృష్ణస్వామిగారును కటకం వెళ్లిరి.

శ్రీ వాళం రామలింగేశ్వరరావుగారు, ఆంధ్ర వాణిజ్య సంఘం తరపున పరిశ్రమల శాస్త్రీయ పరిశోధన కేంద్రసంస్థ (ఇంపీరియలు కౌన్సిలు) సభ్యులుగ ఎన్నుకొనబడిరి.

రాజమండ్రి మునిసిపలు సంఘం

రాజమండ్రి మునిసిపలు సంఘమునకు 24 రు సభ్యులను మదరాసు ప్రభుత్వం వారు నియమించి ఆగస్టు 2 వ తేదీనుండి పునరుద్ధరించిరి.

ఈ దిగువవారు సభ్యులుగ నామినేటు చేయబడిరి:—

రా. బ. పి. గోవిందరావు నాయుడు, పి. రామిరెడ్డి, ఎం. అన్నారెడ్డి, వోరుగంటి పూసపాటిరావు, మారుశర్తి సోమన్న, కాండ్రేగుల సుబ్బారావు, జనాబు అబ్దుల్లా మీరు అక్రమాలి, శ్రీమతి పులవర్తి కమలావతి దేవి, ఎక్. మన్నాథమ్మ, డా॥ ఎల్. వి. సుబ్బరావు, కాడవటి బసవయ్య, సోమిని కామేశ్వరరావు, కంకటాల సూర్యప్రకాశరావు, తోట సత్యనారాయణ, మాజేటి సూర్యప్రకాశం, ముత్తంగి వెంకటరావు(ఉరఫ్ ముద్దుకృష్ణ) నేటు పరశురాం వ్యాస్, పాలు డి. నారాయణరావు, కలుటూరి జయరాం, షఫ్ ఎల్. కోలుమను, ఎక్. డి. విలియంసు, చలుమూరి అప్పాగాపు, అద్దేపల్లి లక్ష్మణస్వామినాయుడుగార్లు.

మాయలోకం

మదరాసు, ఆగస్టు 5: సారథి ఫిల్మ్సు వారు క్రొత్తగ తీస్తున్న "మాయలోకం" అను చిత్రము పూటింగు ప్రారంభోత్సవం న్యూటోను స్టూడియోసులో నిన్న మధ్యాహ్నము శ్రీ చల్లపల్లి రాజాగారు జరిపిరి. దీని డైరెక్టరు శ్రీ గూడవల్లి రామబ్రహ్మంగారు అతిథులందరిని సన్మానించి, చిత్రం యొక్క ఉద్దేశములగూర్చి క్లుప్తంగా తెలిపిరి.

ద. ఇ. ఫిల్ము చేంబరు భవననిర్మాణ నిధికి చల్లపల్లి రాజాగారు రూ 1111 ఒసంగిరని రామబ్రహ్మంగారు ప్రకటించిరి.

కేసరిపాఠశాల

రాయపేట కేసరిపాఠశాలయందు 2, 3 ఫారములలో 12 స్కాలరుషిపులు పేదవారికి ఒసంగబడును. పుస్తకాలు గూడ ఉచితంగా నొసంగబడును. డా॥ కేసరిగారు మధ్యాహ్నం విద్యార్థులందరికి భోజనవసతు లేర్పాటుచేసిరి.

ప్రొఫెసర్ గోపాలరావుగారి యోగప్రదర్శనం

మద్రాసు, ఆగస్టు 6: వుయ్యూరు ఎస్టేటునకు చెందిన ప్రొఫెసర్ డి. ఆర్. గోపాలరావుగారు 7 వ తేదీ సోమవారం సాయంత్రం 5-30 గంటలకు ఎస్ప్లనేడు వై. యం. సి. ఏ. భవనంలో మద్రాసు మేయరు అధ్యక్షతను అద్భుతమగు యోగవిద్యా, బాహుబలప్రదర్శనం కావించెదరు.

కుప్పవారికి పాఠశాల

మదరాసు, ఆగస్టు 5: ప్లాటరు హౌసు రోడునందున్న కార్పొరేషను కుప్పపని వారి కాలనీలోని బిడ్డలకు ప్రాథమిక పాఠశాల కట్టించుటకు రూ. 10,200 లను కార్పొరేషను విద్యాసంఘంవారు ఆమోదించిరి.

లయోలా కళాశాల ఆంధ్రవాఙ్మయ సమితి

పై సమితి ప్రారంభోత్సవాన్ని సోమవారం(7-8-44)సాయంకాలము 5-15 గం॥ కు శ్రీ చుండి జగన్నాథంగారు జరిపెదరు. అడ్వకేట్ జనరల్ శ్రీ పి. వి. రాజమన్నార్ గారు సభాధ్యక్షత వహించెదరు.

ఉద్యోగుల మార్పు

టి. ఎక్. ఎస్. రాఘవను ఐ. వి. ఎస్ గారికి 3 నెలలు అధికంగా సెలవొసంగిరి.

కర్నూలుజిల్లా వ్యవసాయ శాఖోద్యోగి కె. సుబ్రహ్మణ్య మదల్యారుగారు 2 నెలలు సెలవొసంగబడిరి.

హిందీ తరగతులు

తంబుచెట్టిపిధి 5 నెంబరు యింట్లో మంగళ, గురు, శనివారములందు సాయంకాలం 6-30 గం. నుండి 7 30 గం. వరకు హిందీ ప్రారంభ తరగతులు 8 వ తేదీ నుండి ఏర్పాటు చేయబడును.

కాట్టెల రేషనింగు

వర్షకాలం వస్తున్నది కనుక రెండు వారాలకోసారి కర్రలురేషనులు కొనుటకు అనుమతించాలని రేషనింగుసలహాసంఘం వారు ప్రభుత్వానికి శిఫార్సు చేసిరి.

గాంధిజీ సూచన

1 వ పేజీ తరువాయి

రహస్యంగా సంచరిస్తూన్న రహస్య మార్గప్రవర్తకులంతా 9 తేదీన బైటికివచ్చి యొప్పిందని విన్నవిస్తున్నాను. నేనుఫలానఫలానచోట్ల తిరుగుతున్నాను అని పోలీసులకు తెలియజెయ్యవచ్చును లేదా బయటికివచ్చేసి పోలీసులకన్నకప్పుకుండా తమతమ కార్యక్రమానికి ఉపక్రమించవచ్చు. రహస్యంగా వుండటమంటే పోలీసుల కళ్లలో దుమ్ముకొట్టడమే దుర్భలులూవున్న తనపార్టీవారికి స్వస్వరూపాన్ని చెల్లడి చెయ్యడమే నిజమైన ఆత్మసాక్షాత్కారము. తాను చేపట్టిన ఉద్యమమునకు ఏచర్య అయినను అత్యంతావశ్యకమని తోచినచో తప్ప, అట్టిచర్యలను జరుపరాదు. అత్యంతావశ్యకమని దృఢవిశ్వాసం లేనప్పుడు ఇటువంటి తత్వములో నాపద్ధతిలో నమ్మకము లేనివారు, తమకిష్టమైతే స్వయమైనమార్గమని తోస్తుందో దాన్ని అనుసరించి స్వేచ్ఛ కలిగియున్నారు. అట్టి పరిస్థితిలో నేను వెల్లడించిన ఈ విన్నపాన్ని సరళంగాన పనిలేదు

కాంగ్రెసువారైనను కాకపోయినా, ప్రతిన్యక్తిగూడా చెయ్యవలసినవిధి ఒకటి వుంది అదేమంటే 14 సూత్రాల కార్యక్రమాన్ని పూర్తిగాగాని కొంతగాని పాలించాలి. ఆ 14 విషయాలు ఏమో ఈ మధ్య నేను చెప్పేవున్నాను. ఉదాహరణకు ఒకవిషయం చెబుతాను. ప్రతినాడు నూలు తియ్యాలి. సౌభ్రాతృత్వాన్ని, సామరస్యాన్ని వెల్లడించేమార్గాలనన్వేషించాలి. సామరస్యసంప్రాప్తికి హిందువులూ ముస్లిములూ ప్రార్థనలు జరపవచ్చు. భారత శ్రేయానికి పరిష్కారం అవసరం. అట్టి పరిష్కారానికి రావటానికి, క్వాయదే ఆజంకు బాకి తగిన వివేకాన్ని భగవంతుడిచ్చుగాక! హిందువులు హరిజన వాడలకు పోయి వారికి కావలసిన సౌకర్యాలను సేవను చెయ్యాలి. పరోపకారపారీణత, సేవాదీక్ష సర్వత్రా వెల్లడి గావాలి.

విదేశీయులకు విజ్ఞప్తి

ఆంగ్లేయులూ, అమెరికనులూ, అధికారులుగాని, అనధికారులుగాని నే నొక్కడ చూసినా ఒక స్నేహభావాన్ని చూపిస్తూ వచ్చారు. 9 వ తేదీన ముఖ్యంగా వారి సహకారాన్ని అర్థిస్తున్నాను. ఆగస్టుతీర్మానం ద్వేషసమన్వితమైందనకూడదని ఇకనైనా వారు గ్రహించాలి. భారతప్రజల సహజమనోరథ ప్రతిబింబమే ఆతీర్మానం. అది అకలంకమైనదని గుర్తెరుగాలి.

ఉపవాసం చెయ్యండి

నాపద్ధతిలో విశ్వాసమున్నవారు అపర్వదినాన ఉపవాసంచేసి ప్రార్థనలు చెయ్యాలి ఏదో చేశామంటే చేశామనుకోరాదు. ఆడంబరం పనికిరాదు నిర్మల వర్తనానికి, నిశ్చల తత్వానికి తపస్సుచెయ్యాలి. ప్రతివ్యక్తి అనుభూతివల్ల తపోమహిమను తెలుసుకోవాలి. ప్రదర్శనాలు, నేను తెలిపిన మార్గాన జరిపినట్లయితే ఈ జనక్షోభ త్వరలోనే తీరిపోగలదని నిస్సంశయముగా చెప్పగలను.

రష్యా యుద్ధం

1-వ పేజీ తరువాయి

టార్నో జెస్టోరోడును తెగగొట్టాయి ఇక్కడ రష్యనులు టార్నోకు 25 మైళ్లలో నున్నారు. ఈ పట్టణం క్రాకోకును, జెస్టోకును మధ్యలో నున్నది.

జర్మనులు ఫిన్లాండు ఖాళీచేస్తున్నారు

లండన్, ఆగస్టు 5: దక్షిణ ఫిన్లాండును ఖాళీచేయటానికి జర్మనులు ప్రారంభించారనే సంగతి ధ్రువపడినదని యీ దినం స్విస్ రేడియో వెల్లడించెను. హాంగోలోనుండి యిప్పటికే 1½ డివిజనులు బయలుదేరెనని తెలుపబడుచున్నది.

రష్యనులు తూర్పుప్రష్యా ప్రవేశించారు

స్టాక్‌హోమ్, ఆగస్టు 5: రష్యనులు సువాల్కి ప్రాంతాన తూర్పు ప్రష్యాలోకి చొచ్చుకొని వచ్చారనిన్నీ ఆ ప్రదేశంలో ఘోరపోరాటం సాగుతోందనిన్నీ జర్మనులే ఒప్పుకొన్న ప్రథమవార్త మాగ్నాటిండ్లెన్ పత్రిక బర్లిన్ విలేఖరి దెలిపాడు. సోవియటు బలాలు తూర్పుప్రష్యా దేశంలో ఎంతవరకు చొచ్చుకొనిపోయారనే సంగతి నికరంగా తెలిసికోడం సాధ్యంకాలేదు. (రాయిటరు)

బల్గేరియా ప్రధాని రష్యా ప్రతినిధి చర్చలు

లండన్, ఆగస్టు 5: నేడు బల్గేరియా ప్రధానమంత్రి సోఫియాలోని సోవియట్ రష్యా ప్రతినిధితో సంభాషించెనని జర్మనీ ఖండాంతర వార్తాసంస్థ తెలియజేస్తున్నది.

రష్యాలో మతప్రబోధక విద్యాలయం

మాస్కో, ఆగస్టు 6: మాస్కో క్రైస్తవమండలంలో ఒకమత ప్రబోధక విద్యాలయం స్థాపించబడిందని ఇక్కడి క్రైస్తవ పీఠం పత్రికలో ప్రకటించారు.

జిన్నా విజ్ఞప్తి

(1-వ పేజీ తరువాయి)

స్వాతంత్ర్యానికి అది దారిచెయ్యవచ్చు. ఉభయజాతుల ఈప్సితము ఈడేరవచ్చు.

జాతీయ ప్రభుత్వం

వెంటనే జాతీయ ప్రభుత్వాన్ని స్థాపించటానికి గాంధీ సప్తసూత్ర ప్రణాళిక మన ఎదుట వుంది. దాని ప్రకారం, శాసనోల్లంఘనాయుధాన్ని ఎప్పుడు పడితే అప్పుడు ఆయన ఒరలోనుంచి తీసే అధికారం కలిగియున్నాడు. రెండోది యుద్ధకాలంలో శాసనసభల ప్రతినిధులు ఎన్నుకొన్న సచివులకు ప్రభుత్వాన్ని వప్పచెప్పటం, వారిచేతుల్లో సివిల్ పరిపాలన యావత్తూ వుండటం. మూడోది, వైస్రాయి ఇంగ్లండు రాజులాగ నామమాత్రుడై వుండడం; నాల్గు, రాష్ట్రాల్లో ప్రజాప్రభుత్వాలు తోడ్డో సెలకొల్పటం. ఐదవది, మిలిటరీ వ్యవహారాలు వైస్రాయి సర్వసేనానుల అధికారంలో వుంటే, దేశరక్షణ భారత ప్రభుత్వంవారి అధీనంలో వుంటుంది. సలహాలు ఇవ్వడంలో అధికారం కలిగివుంటుంది. పద్ధతుల నిర్ణయించటంలో వీరిని విధిగా సంప్రదించాలి ఆశ, మిత్రసైన్యాలు భారతదేశాన్ని కేంద్రంగా జేసుకొని యుద్ధంచేయటానికి ఆక్షేపణ లేదు. అయితే ఆఖర్చు అంతా వారే అచ్చుకోవాలి. భారతీయు లెతమాత్రం బాధ్యులుకారు. అపత్కాలంలోనే దేశంలో జాతీయప్రభుత్వం ఏర్పడటానికి గాంధీగారు సమ్మతిస్తారు. ఇప్పటిరాజ్యాంగాన్ని తుడిచిపెట్టేసి కొత్తరాజ్యాంగాన్ని సృష్టించినప్పుడే యీ సప్తసూత్రప్రణాళిక ఆచరణలోకి రాగలదు. ఉత్తరోత్తర యీ ప్రతిపాదనవల్ల కలుగునటువంటి ఫలితాలను ప్రజలు గమనించాలని కోరుతున్నాను. ఇప్పటిరాజ్యాంగాన్ని తుంగలోతొక్కేసి కొత్తరాజ్యాంగాన్ని సృష్టించినట్లయితే మరి పాకిస్థాన్ మాటేమిటి?

సి. ఆర్. ప్రతిపాదనలు

వాటికి అనుబంధంగా రాజగోపాలాచారి గావించిన ప్రతిపాదనలు పూర్తిగా విరుద్ధంగా నున్నయి. ఆయన ఏమంటున్నారంటే-ఇతః పూర్వమువలెనే యికముందుకూడా వైస్రాయి తన ప్రత్యేకాధికారాలను చలాయించుకూడదు. వెనుక రాష్ట్రాలలో కాంగ్రెసు మంత్రి పదవులు స్వీకరించినపుడు గవర్నర్ల అధికారాల సదర్భంలో యీబ్లాంటి పేచీయే వచ్చింది. అయితే అప్పుడు ఓ సమాధానానికి వచ్చారు. అదే విధంగా వైస్రాయి అధికారాల విషయంలోకూడా ఒక సమాధానానికి రావటం అట్టే కష్టంకాదు. యుద్ధసారథ్యమంతా సర్వసేనానిగాని ఆగ్నేయ ఆసియా సైన్య కార్యాలయం వారుగాని నడుపుకోవచ్చు. సైనిక వ్యవహారాల జోలికి మేముపోము. మిగతా వ్యవహారాల్లో తలదూరుస్తున్నట్లయితే ఒక పరిష్కారానికి రాలేకపోయాం". అంటే కొంచెం యించుమించూ మనం క్రిప్సు ప్రతిపాదనలవాటికి పోతున్నాం అన్నమాట. అంటే యిప్పటి రాజ్యాంగంలో ప్రవేశించి ప్రభుత్వాన్ని నడపాలన్నమాట.

హిందూ ముస్లిం పరిష్కారం

ముఖ్యంగా గాంధీగారి ప్రతిపాదనలుగాని రాజగోపాలాచారి ప్రతిపాదనలుగాని ఆచరణలో రావాలన్నా ఆలోచించాలన్నా హిందు ముస్లిము సమస్య పరిష్కారం కావాలి. మత విభేదాలు సమసిపోవాలి. అందు కోసమే నేను, గాంధిగారు త్వరలో సమావేశ మౌతున్నాం. ఈల్లాంటి సందర్భములో నే నేం చెప్పటం భావ్యంకాదు. దేశ విభజనకు యిపుడు గాంధీగారు అంగీకరించాడు అన్న ముక్క నేను చెబుతే చాలు. ఇప్పుడు దేశంలో అనేక కుక్క గొడుగులు లాంటి ముస్లింపార్టీలు వెలుస్తున్నాయి పరువు ప్రతిష్ఠలేని వారంతా యీ పార్టీలలో చేరుతున్నారు. పత్రికలవారు వార్తా సంఘాలవారు వీటిని ప్రోత్సహించరాదని నామనవి. ముస్లింకులంలో ముసలం తీసుకురావటానికి భగీరథప్రయత్నాలు చేసినవారి యత్నాలన్నీ గంగపాలయ్యాయనీ యిప్పటికైనా వారు తెలుసుకోవచ్చు.

సిక్కులు - పాకిస్థాన్

పాకిస్థాన్ పేరుచెప్పే టప్పటికి ఎందుకో సిక్కులనాయకులు కలవరపడిపోతున్నారు. మీకు కావలసిందేమిటో ఒక పద్ధతిగా రాసియివ్వాల్సిందని వారికి నే నిదివరకు చెప్పాను. ఇపుడు మళ్లీ ప్రార్థిస్తున్నాను. ఒక్కపంజాబులోనే ఈ సమస్య ఉంది. న్యాయంగాను సత్యంగాను వారి కోర్కెలను తీర్చటానికి లీగు నేను కూడా మాయచ్ఛత్రం వినియోగించగలమని హామీయిస్తున్నాను. బయటివారిమాటలు విని మా పాకిస్థానుకు అడ్డురాకండని మనవిచేసుకొంటున్నాను. అఖండ హిందూస్థానంలో కన్నా పాకిస్థాన్‌లోనే వారి స్థితి ఉత్తమోత్తమంగా నుండ కలదని హామీవు యిస్తున్నాను.

నిమ్నజాతులు యితర మైనారిటీలవారికి నాదొకమాట. ఆఖరి పరిష్కారం జరగటానికి పూర్వం వారి న్యాయమైన కోర్కెలు తీర్చాలి. పాకిస్థాన్‌లోగాని హిందూస్థాన్‌లోగాని మైనారిటీల హక్కులు యుక్తంగా రక్షింపబడాలని ముస్లిమ్‌లీగు ప్రధానసూత్రం 1940 సం॥లోనే యీసూత్రాన్ని లీగు ఆమోదించింది. ఏనాడుకూడా నిమ్నజాతి సోదరులహక్కులను నేను నిర్లక్ష్యం చేయలేదనీ వారి శ్రేయోనికి నేను చాతనైనంతా చేశాననీ భావిరాజ్యాంగంలో వారి హక్కులను కోర్కెలను సరియైన విధాన్ని సంరక్షిస్తామనీ ముందువచ్చే యేనాగరక ప్రభుత్వంలోగాని తరతరాలుగావారు గురియగుతూ వచ్చిన ఘోరాలకితావుండదనీ విన్నవిస్తున్నాను.

సిక్కులను ఒకప్రత్యేక జాతిగాభావిస్తున్నారా అని అడిగినప్రశ్నకు జిన్నాగారిల్లా చెప్పారు. సిక్కులు ఒక ఉపజా

ధర్మచక్రము

[నవల]

కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు

అష్టమాధ్యాయము

శ్రీపర్వతాగ్రభాగమున నొకమహాచైత్యము డెసిది. అదియంతయు శిథిలమై నాటిరాళ్ళు నట్టంగానం డెను. విజయపురమ్మున పలుతావులన్ను మహాస్థళములు చైత్యస్థలములు. పలుమందిచేత గృహములుగా కొన్ని శివాలయములుగా మార్చబడియుండెను. ఈ మహాచైత్య స్థలమున నొక బ్రాహ్మణుడు శివాలయమును నిర్మింపవలయునని సంకల్పించి రాజాధికారులకు తెలియజేసి యనుజ్ఞకోసము రెండు మాసములుగా ప్రయత్నించుచుండెను. ఈ వ్యవహారము స్కంధశిబిరనాగుని యనుమతినిగూడ పడసెను. శాంతిశ్రీదేవి అనగా మహారాజుసోదరి పురాధ్యక్షురాలు. ఆమె యనుమతి నిచ్చెను. కాని సర్వాజ్ఞలు చక్రవర్తికి తెలియజేయవలయును. ఇది యిట్లుండగా పట్టణములో నున్న యల్ప సంఖ్యాకులైన బౌద్ధభిక్షుకులకు ఈవార్త మిక్కిలి కంటకముగా నుండెను. ఆమహాచైత్యము పూర్వము నాగాజ్ఞచుడు తపస్సు చేసినచోటు. అందుచేత బౌద్ధులకది పవిత్రక్షేత్రము. బౌద్ధభిక్షుకులందరు పోయి మేనత్తయైన శాంతిశ్రీతో నిదివరకే చెప్పికొనిరి. ఆమెయొక్క బౌద్ధమతము మానసికమైనది. ఆమె ఎక్కువ పట్టించుకొనలేదు. పోయి భదంతాచార్యునితో చెప్పుకొనిరి. భదంతుడు పండితుడు రాజు మనస్సు మీద ఏర్పడి ఏర్పడని తన యాచార్యత్వము ఫలవంత మెంతవరకనుకో తెలియక మంచిచేకూర కెదురు చూచుచుండెను. కొడబలి శ్రీనామకరణము చేసిన మరుదినమున చక్రవర్తి యాచార్యునకు కబురంపెను. ఆచార్యుడు వచ్చెను. చక్రవర్తి యాచార్యుని కూర్చుండ నియమించి 'ప్రభూ నేను నీకు శిష్యుడను. గురుదక్షిణగా నేమి యిమ్మందు'వనెను. ఆచార్యుడిట్లనెను. 'మహారాజా' ఈ గురుదక్షిణ యన్నమాట బ్రాహ్మణులమాట. మాది కాదు. ఐనను నాకు నీ వేమిచేయవలయునో 'ఈవిజయపురము పూర్వము భిక్షుకుల జ్ఞానక్షేత్రము. నే డిచట బౌద్ధమతము నిర్మూలింపబడినట్లు మరియొకచోట లేదు. చివరకు శ్రీపర్వతాగ్రస్థమైన ఆచార్య నాగార్జునుని పూజాస్థలమైన మహాచైత్యము గూడ శివాలయము కాబోవుచున్నది. బౌద్ధమతమున కీయాపత్తు తొలగించి మరల మహాచైత్యమును అచట నిర్మించుటకు దయచూడుము' అనియెను. చక్రవర్తి యొక్క ప్రచారకుని ఆడని శాంతిశ్రీ యొద్దకు పంపించెను. ఆమె శివాలయ నిర్మాణమునకు తా ననుజ్ఞకూడ ఇచ్చినట్లు తెలియజేసెను. చక్రవర్తి యా బ్రాహ్మణుని పిలిపించెను. ఆ బ్రాహ్మణునిపేరు నాగభట్టు. ఆతడు సాంగవేదాధ్యయనపరుడు. ఆయన చక్రవర్తి తన యభిమతము చెల్లింప పిలిపించె ననుకొనెను. ఆయన పట్టి యధ్యయనపరుడేగాని శాస్త్రములు నుపదేశించుటకు చదివినవాడు కాడు. ఆయన వచ్చినతోనే చక్రవర్తి ముట్లనెను. 'ఏమ్ము క్యూ శ్రీపర్వతమహాచైత్యస్థలమున శివాలయ నిర్మాణమును నీ వేయసంచితిరట కదా' యనెను. పూర్వము బ్రాహ్మణులతో నిట్లాడుకు చక్రవర్తులు అంత నిర్మర్యాదముగా మాటాడలేరు. చక్రవర్తి మరలనిట్లనెను. 'దేవు డెచ్చటనున్నాడో? శివుడు భగవంతు డని నమ్ముకొట్లు. ప్రకృతి ప్రకృతియందు కదలుచున్నది. సర్వము పరిణమించుచున్నది. కారణమును బట్టి కార్యము జరుగుచున్నది. ఆ కారణము భగవంతుడని బ్రహ్మపదార్థమని చెప్పుట మిథ్యాకల్పనము. బౌద్ధధర్మమొక్కటియే నిర్వాణమార్గము. శివుడు ఒక యడవిజంతువు శ్మశానములో నివాసము. కపాలములను, సర్పములను భూషణములు. ఈ భగవత్కల్పనము కూడ బ్రాహ్మణుల బుద్ధినైపకీర్త్యమును తెల్పుచున్నది.' ఇట్టి ధోరణిలో మాటలాడెను. ఇక్ష్వాకుల రాజ్యములో నున్న బ్రాహ్మణుల నిర్భయత్వము మాత్రమే ఎరిగిన యా నాగభట్టు చక్రవర్తి చేసిన శివనిందను సోర్చుకొనలేకపోయెను. కాని యాయనకు వాదించునంతటి నేర్పు లేదు. ఆయన ఇట్లనెను. 'మహారాజా, ఇది మీ ఇక్ష్వాకుల త్రోవ కాదు. అన్న ద్వేషము బ్రాహ్మణద్వేషము పనికిరాదు.' అని చక్రవర్తి చక్రవర్తి యనుమాట మరచిపోయి మట్లాడెను. చక్రవర్తి మిక్కిలి కోపించి యా బ్రాహ్మణుని కారాగారబంధితుని చేయించెను. పట్టణమంతయు కలవరపడెను. అనుజ్ఞ వచ్చినదే యనుకొని యా బ్రాహ్మణుడు శ్రీపర్వతాగ్రభాగమున దేవాలయ నిర్మాణము కొఱకు నిటుకలును, సున్నమును తోలించెను. బ్రాహ్మణుడు చెరశాలలో 10 దినములుండెను. ఆ 10 దినములు పూర్తి యగువరకు అచ్చట నొక్క యిటుక లేదు. ఒక చిట్టెడు సున్నము లేదు వానిని బౌద్ధు లెత్తుకొనిపోలేదు. ఎత్తుకొని పోదగినంతమంది బౌద్ధులాపట్టణమున లేరు. శివద్రవ్య మని కొంకినవాడు లేడు. ధర్మము రాజానుమతము. అడవి శాంతిశ్రీయు, స్కంధ విశాఖనాగుడును వచ్చి చక్రవర్తితో చెప్పిరి. 'మహారాజా! మీరు శివాలయ నిర్మాణమున కంగీకరింతురు, అంగీకరింపరు. ఆ బ్రాహ్మణుని చెరశాలయందు బంధించుట ధర్మము కాదు' చక్రవర్తి యిట్లనెను. 'ఆ బ్రాహ్మణునికొరకు నాతోవచ్చి యెవ్వరును చెప్పనక్కరలేదని మేనత్తయైన శాంతిశ్రీకొక సవతియుండెను. ఆమె పూగీశు మహాస్కంధుని మరియొక భార్య. ఆమెపేరు కామశ్రీ. ఆమె కుమారుడు విష్ణుశ్రీ. విష్ణుశ్రీ మహాసేనాపతులలో నొకడు. ఈతల్లి బిడ్డలు తీవ్ర బ్రాహ్మణ మతస్థులు. కామశ్రీ బ్రాహ్మణ మతస్థురాలగుటకు తనసతియైన శాంతిశ్రీబౌద మతస్థురాలగుట ప్రబలకారణము. తనసవతి మహారాజునకు మేనత్త. మేనత్తకు పిశుచాయని వారనుకొనెడివారు. ఆమె పూగీశు మహాస్కందునకు పెద్దభార్య. పూగీ దేశవాసిని. పూగీదేశ మనగా ఒంగోలుమండలము. ఆనాడు ఒంగోలుమండలమందు పోకచెట్లును తమలపాకుతోటలును మిక్కటముగా నుండి యా దేశమునకు పూగదేశమని పేరు వచ్చినది. ఆ మండలవాసులు దృఢకాయులు యుద్ధాభిలాషులు. ఆజానుబాహులు పట్టుదలకలవారు. శాంతిమూలుడు తన చెల్లెలిని మండలేశ్వరుడైన మహాస్కందుని కిచ్చుట రాజ్యభద్రతకొరకు మహాస్కందునకు రాజసోదరియైన శాంతిశ్రీయందు కన్న తన దేశస్థులైన కామశ్రీయందే ఎక్కువ యభిమానము. ఆమె గర్భవాసియైన మహాసేనాపతి విష్ణుశ్రీ మహాస్కందునకు పెద్దబిడ్డ, ప్రియమైన బిడ్డ. అందుచేత విష్ణుశ్రీ రాజ్యమున నొప్పయధికారము నుతీరియు కలవాడు. అతడు తల్లియొక్క ప్రోత్సాహమున చక్రవర్తియొద్దకు పోయెను. చక్రవర్తియు విష్ణుశ్రీయు సమవయస్కులు. అనేక యుద్ధములయందు చక్రవర్తిపజ్జ నిలచుండి యతడు చక్రవర్తికి సాయపడినవాడు. మహాస్కందుని తరువాత పూగీయ రాష్ట్రాధిపతి కావలసినవాడు. చక్రవర్తి బలపెచ్చుట నున్నది. రాష్ట్రాధిపతులందరున్నది. ఆ విష్ణుశ్రీ చక్రవర్తితో నిట్లనెను. 'మహారాజా! ఆ బ్రాహ్మణునకు తమ క్రొత్తదియైన బౌద్ధమతాభిమానము తెలియలేదు కావలయును. నీవు నీ తండ్రివలె బ్రాహ్మణమతపాలనము చేయు నిచ్ఛగించినచో శాతవాహనులవలె నుభయమత పాలనము చేయుము. అతనిని వదలిపెట్టుట మంచిది' యనెను. చక్రవర్తి నవ్వి 'నా కన్నద్వేషము బ్రాహ్మణద్వేషము రెండును పుట్టినవనెను. విష్ణుశ్రీ ఇట్లనెను. ఈ దేశమున నీ మాట క్రొత్తది కాదు. ఏదో తెలియక నన్నాడుకొంటిననెను. చక్రవర్తి పూర్వవాక్యము నందిపుచ్చుకొని ఆమాటను క్రొత్తమాటను చేసెదను. విష్ణూ! నీవిందులో జోక్యముకల్పించుకొనకు మనెను. విష్ణుశ్రీ చెడలిపోయెను. కాని యాయన తన మొగమును గంటుపెట్టుకొని పోయెను.

ఇక్ష్వాకురాజుల కోశాధికారి భద్రుడను నొక క్షత్రియుడు. వారిది ధాన్యకటకము. ఆ వంశమువా రనాదినుండియు శాతవాహనుల కోశాధ్యక్షులు, మహాధనవంతులు, వేదవేదాంగ పారంగతులు, మహాధానుష్కులు. శాంతిమూల మహారాజు సామ్రాజ్యము స్థాపించినంతనే శాతవాహనులయందు గౌరవముచేత శాతవాహన మహారాజుల క్రిందనున్న చాలమంది యధికారులకు తన సామ్రాజ్యమున వారి వారి యుద్యోగములు నిచ్చెను. భద్రుని తండ్రి శాతవాహనుల కోశాధికారి. తరువాత కొలదిదినములు శాంతిమూల మహారాజు వద్ద కోశాధికారిగా యుండెను. తరువాత భద్రుడు వచ్చెను. భద్రునకు ప్రాయశః అరువదియేండ్లుండవచ్చును. ఆయన కొక్కతియే కూతురు. ఆమెపేరు కౌశింది. కౌశిందియు నామెకల్లియు ధాన్యకటకమునందే యుందురు.

భద్రు డొక్కడే విజయపురమున నుండును. విజయపురమునందు ధాన్యకటకము వరకు కృష్ణమీద రాదారిపడవలు నడచుచుండును. దినువకువచ్చుచో పది గడియలు ప్రయాణము. ఎనుక కొకరేయియోపగలో ప్రయాణము. అతడు వారమునకు పది దినములకు ధాన్యకటకమునకు పోయిచూచి వచ్చుచుండెను. ఈ భద్రు డన్నచో ఇక్ష్వాకునృపాలులకు మిక్కిలి యిష్టము. అతని పొదుపరితనముమీద అతని జాగ్రత్తమీద రాజ్యకోశమంతయు నాధారపడియుండెను. వారు శాతవాహనులకు నమ్మినబంటులు. నే డిక్ష్వాకులకు నమ్మినబంటులు. శాతవాహనులనాటినుండి వారి బ్రాహ్మణ మతాభిమానము చెక్కుచెదరనిది. అతని తండ్రులు శాతవాహనులతో కాని ఇతడిక్ష్వాకులతో కాని ఎప్పుడు దేనినిగురించి యభ్యర్థించి ఎరుగరు. రాజాభిప్రాయములతో వారు ఐక్యము కల్పించుకొనరు. వారు కల్పించుకొనకపోవుట చక్రవర్తులకు తెలియును. ఆ భద్రుడు చక్రవర్తిగద్దకు పోయెను. చక్రవర్తి యతనిని 'తాతా' యని పిలచును. 'ఏమి తాతా నీవుకూడ వచ్చితివి? నాగభట్టును వదలుమని చెప్పుటకేనా? నీ వన్నచో మా కెంత యభిమానమో నీకు తెలియును కదా ప్రస్తుతము నా మన స్సెట్లున్నది? ప్రేమ కోపముగా పరిణమించుచున్నది. నీవు వచ్చి చెప్పితివి నీ వంశము లో నెవ్వడును, యెప్పుడును, ఏ చక్రవర్తితోడను నభ్యర్థనచేసినదిలేదని ప్రతీతి నీకీ విషయమున నభ్యర్థనవంశయోగ్యము కాదు. మీ రక్తములోలేని ఈ యభ్యర్థనా గుణము నే డేల యుదయించినది? తాతా! నిన్ను చూచినప్పుడెల్ల నీకు నాకు నేదో రక్తసంబంధ మున్నట్లు తోచుచున్నది నా ప్రకృతియంతయు రక్తసంబంధమున కెదురుతిరుగుచున్నది. ఆ బ్రాహ్మణుని కొన్నాళ్లు బాధించి వదలిపెట్టెడివాడ నేమో. ఇప్పుడింక వదలిపెట్టను. బ్రాహ్మణ మతమునందుగల యభిమానము నీకులమునందు నికమప్రాయమైనది అందు చేత నీ యభ్యర్థనము నేను నిరాకరించుటయే కాక నిందించుటయేకాక నీరసపరచినచో నీరసపరచినచో నానుండి యా బ్రాహ్మణాభిమానము పూర్తిగా తొలగిందనట్లు లోకమునకు విదితముచేసినవాడ నగుదును' అనెను. భద్రుడు పాతికయేండ్లుగా మహారాజుతో మాటాడి యెరుగడు. చక్రవర్తి యే యతనితో మాటాడును. తాతా యని పిలచును భద్రుడు నవ్వి యూరకుండును. చెప్పినపని చేయును. చక్రవర్తి భద్రునకు మునితాత యని పేరుపెట్టెను. ఇప్పుడు భద్రుడు వచ్చినను యింతవరకు చక్రవర్తి నోట మాటాడలేదు. ఆయన మొగమున రేఖలన్నియు కుంచించుకొని దుఃఖము మూర్తికట్టినట్లు నెనుతిరిగి పోబోయెను. పోవుచు మగల చక్రవర్తివైపునకు తిరిగి దుఃఖభారముచేత నాయనా అనిపిలచెను. మహారాజా! యని పిలచుటకు బదులు నాయనా యని పిలచుట ఏమి? చక్రవర్తికి తెలియలేదు. ఆ పిలుపుతో చక్రవర్తికి భద్రునియందున్న ప్రేమాభిమానములు వందరెట్లయ్యెను. దానితో నాగభట్టును శిక్షించవలయునన్న కోపము వందరెట్లయ్యెను. ఈ భద్రునకు ఒక్కతియే కూతురు. భార్యయు కూతురును ధాన్యకటకమున నుందురు. ఆకూతురు మహాపండితురాలట. ఆమె 40 ఏండ్లు దాటినస్త్రీ. వివాహము చేసికొనలేదు. చేసికోదట. అందరు చూచాయగా నొక విపరీతమైన వదంతియు కలదు. శాతవాహనులు బ్రాహ్మణులు, వారిసామ్రాజ్య మంతరించినది. అందుచేత తాను వివాహముడనన్నదట. వారి సామ్రాజ్య మంతరించుటకు ఈమె వివాహముడనుండుటకు నేమి సంబంధము? కొందరి కొందరి నిశ్చయములలో, సిద్ధాంతములలో, ప్రతిపత్తియుండదు. పోవుచున్న భద్రుని వెనుకనుండి చక్రవర్తి చూచెను. ఆయన ఇదివర కెప్పుడును భద్రుడు నడవిపోవుచుండగా వెనుకనుండి యతనినడకతీరు చూడలేదు. చూడవలసిన యవసర మేమున్నది. తన రాజ్యములో లక్షమందియుండిరి. ఎవని నడకతీ రెట్టిదో చక్రవర్తి కేమిపట్టినది. తన కొడుకు బాహుబల శాంతిమూలుడు సమస్తాబ్దుల వాడు. ఆ కొడుకు నడవగా తాను చూచెను. పలుమంది బాహుబలుకు సరిగా తనవలెనే నడచునని చెప్పుదురు. బాహుబల శాంతిమూలుడు సరిగా భద్రునివలె నడచును. కాదు భద్రుడే బాహుబల శాంతిమూలునివలె నడచుచున్నాడు.

వీరపురుషదత్తుని కోపము నిష్కారణముగా పెరిగిపోయెను. పెరిగిపెరిగి తాటిప్రమాణమున నిలచుండెను. ఈ కోపమెట్లెందుకు పెరుగుటయో యాయనకే తెలియలేదు. పొగనిరిసి పెట్టు కట్టినట్లు అతని కోపము పెరిగి మూర్తికట్టుచుండెను. కొమ్మలు రెమ్మలు ఆకులు చివుళ్లు పూవులు అన్నియు సిద్ధమయ్యెను. ఆమహారాజారకే యాలోచించ మొదలిడెను. ఈ కోపమెవ! మీద నని? ఎందుకని? ఈ కోపమంతయు నెందుకు? తనకెదో యన్యాయము జరిగినది. ఆ యన్యాయ మేమి? తాను క్షత్రియుడై ఏలపుట్టలేదు. పుట్టలేదని ఎవరనిరి. లోక మనుచున్నది. లోకమెప్పుడన్నది. లోకమనలేదు. భట్టిదేవి యన్నది. ఆమె ఎప్పుడన్నది? తన్ను మొట్టమొదట వివాహము చేసికొన ననుట యందుకనియే కదా? చేసికొనినతరువాత తనయం దిద్దరను సంతానమును కన్నదే! కనినను అన్నట్లే. నిజముగా ననలేదు కదా!? ఎందు కనలేదు? అనియే యుండును. తాను క్షత్రియుడు కాకపోయిన నేమి? శాంతిమూలుని మహాసామ్రాజ్యము తన కరగతమైనది. ఇంక నేమి? తన తరువాత తన కొడుకునకు ఈ రాజ్యమంతయు వచ్చును. ఆ కొడుకు క్షత్రియుడు. తాను క్షత్రియుడు కాడు. తాను కాకుండ తన కొడుకు క్షత్రియుడెట్లౌనా? ఇది కాదు కారణము. తనను బ్రాహ్మణులందరు నిందించుచుండిరి. తిరస్కరించుచుండిరి. ఎవరు నిందించి లెవరు తిరస్కరించిరి? అదియేమి మాట. మొన్న నాగభట్టు తిరస్కరించలేదా? బ్రాహ్మణులను క్షత్రియులట్లు మాచిరి. వారి కాదన పుండెను. అదనవు ననుసరించి యతడట్లు మాట్లాడెను. బ్రాహ్మణుల కాదన వెందులకు? ఎవరిచ్చినా లెవరు తీసికొనుమన్నారు. ఐన నీదేశములో బ్రాహ్మణుల కీయాధిక్యమెందుకు? బ్రాహ్మణు లధికులని, బ్రాహ్మణులే వ్రాసిపెట్టుకొనిరి. కొందరవిచేకు లావ్రాతలనేనమ్ముచున్నారు. ఈ బ్రాహ్మణులకు శృంగభంగము చేయవలయును. బ్రాహ్మణుల గొప్పయేమి, తక్కినవారి తక్కువయేమి? సర్వజనులు సమానులే. ఈ మిథ్యాకల్పితమైన వర్ణవ్యవస్థ యేమి? దీనిని నాశనముచేయవలయును. మూలముట్టుగా పెళ్ళగింపవలయును. బ్రాహ్మణుల యధికతయేమి? వారికి తిండి లేదే. మహారాజు తా నిచ్చినచో బ్రతుకవలయునే. తా నిచ్చినచో వారు బ్రదుకుచున్నారు కాన వారల్పులు, తా నధికుడు. వారు తనకు లొంగి యుండవలయును. తా నిచ్చుట చేత నధికుడా? వారు పుచ్చుకొనుటచేత నల్పులా? ఇచ్చినవా డధికుడు, పుచ్చుకొనినవా డల్పుడు అన్న భావముమాత్రము తాను కల్పించుకొన్నది కాదా? గొప్ప, తక్కువ లన్న భావము లెప్పుడును కల్పితములే. ఫీ ఫీ! అట్లు కాదు ధనము మనది. చేతులార మాచుము మాచుము దానిని పరుల కిచ్చుచున్నాము. ఈ ధనముతప్పక గొప్పదియే కావలయును. పుచ్చుకొనుట గొప్పది ఎట్లగును. అది సైచ్యము. సగము చచ్చికదా పుచ్చుకొనవలయును. పుచ్చుకొనినవాడు చచ్చిన ట్లుండవలయును. వాడును జీవుడే కదా. వాడును చచ్చియే పుచ్చుకొనుచుండెను. చచ్చినవాని నింకను చంపుట ఎందులకు? చచ్చినవాడు చావక బ్రతికి యున్నవాడు చచ్చునా? ఈ వర్ణవ్యవస్థ లేని చో బ్రాహ్మణుని యాధిక్యత యేమి? బ్రాహ్మణుడు సోమరి, అహంకారి, తాను వర్ణవ్యవస్థ కల్పించి, అందు తన క్రగ్రశాంబూలము కల్పించుకొని లోకముచేత తాను పనులు చేయించి తాను సుఖముగా కూర్చుండి తినుటకు పథకము వేసినాడు. ఈ బ్రాహ్మణుని నాశనము చేసినగాని యీ లోకము బాగుపడదు. అరె! బ్రాహ్మణుడు వేదములను రక్షించెను. శాస్త్రములను సృష్టించెను. ఉపనిషత్తులను మననముచేసెను. ఇదియంతయు నొక మహాకార్యము ఒకమహాసంస్కృతి. ఈ దేశమునకును, ఈసంస్కృతికిని త్రేంచరానిముడి. ఒకొక్క దేశమునం దొకొక్క మహాసంస్కారవృక్షము పుట్టును. భిన్న దేశములయందు భిన్నసంస్కారవృక్షములు పుట్టవచ్చును. ఈ మహావిజ్ఞానవృక్షము నాశ్రయించి తద్దేశగతజీవులు మోక్షమును కందుకు, సాధనామార్గమున పరిణతులగుదురు. ఆమార్గము కొందరికి కొన్నికాలములయందు రమ్యము కాకపోవచ్చును. ఆ విజ్ఞానశాఖ నాకెందుల్ల ప్రయోజనమేమి? ఒకదృష్టితో చూచినచో సర్వదేశములయందు సర్వకాలములయందు పెరిగిన విజ్ఞానవృక్షములు కొందరి కొందరి యాహాలే. అవియే యుభార్థము లనిగాని, వానివలననే మోక్షము వచ్చునని గాని ఎవడు సిద్ధాంతీకరించును? ఈ దేశమునందలి ఈవిజ్ఞానము బ్రాహ్మణుడు రక్షించెను. రక్షించుచున్నాడు. రక్షింపగలడు. అరక్షణ యోగ్యతనిజ మనుటచేత యతనికి సాంఘికముగా నొక యాధిక్యము తనకు తాను కల్పించుకొనెనో ఉన్నదో తెలియదు. ఆ యాధిక్యమువలన నతడు చక్రవర్తియైన తనతో నంత చనవుతీసికొని మాటలాడును. అతని కాయాధిక్య మేల యుండరాదు. తాను మహారాజునని, పరాక్రమశాలినని, అధికారినని, ధనికుడనని, తన కాధిక్యగర్వ మున్నది. ఈయాధిక్యగర్వముచేత తాను నాగభట్టుని హింసించుచున్నాడు. నాగభట్టు తన యాధిక్యగర్వమును నేమి చేసినాడు? తన్ను హింసింపలేదే, ఎందుకు హింసింపలేదు? ఎందుకు బాధపెట్టలేదు. బ్రాహ్మణుడు తా నధికుడని ఇన్నిచేలేండ్లుగా తక్కిన వర్ణములవారిని పైకి రానీయకుండ చేయుచు బాధపెట్టుటకాదా? హింసించుటకాదా? పైకి రానీయకపోవుట యనగా నేమి? విజ్ఞానమంతయు తనచేతిలో పెట్టుకొని కూర్చుండుట. అవిజ్ఞానము విజ్ఞానమే కాదు కదా. బ్రాహ్మణ విజ్ఞానము విజ్ఞానము కాదు. బౌద్ధులవిజ్ఞానమే విజ్ఞానము సరే కాదు. తక్కినవారిని పైకి రానీయలేదు కదా. గనుక విషయి కముగా తక్కినవారందరు పైకి వచ్చిరే. అస్తులు వారివి. ధనము వారిది పరాక్రమము వారిది. రాజ్యములు వారివి. అధికారములు వారివి. ఇవియన్నియు బ్రాహ్మణేతరులవైనను బ్రాహ్మణులు వీరందరికన్న గొప్పవారనుచుండిరికదా. అకటకోనిమ్ము తప్పేమి? ఏమియు లేనివా డనుకొనుటకలవ వానికి మనశ్శాంతి. అం.అంతియేనా దేశములో నుదరును తాను చెప్పినట్లు వినిపించుచున్నాడు చేయించుచున్నాడు. ఒకమాయావాసరలో దేశము తనస్వాధీనము తాను ఉచ్చుతాళ్లు చేతిలో పూని తన ఇష్టమువచ్చినట్లు లాగుచున్నాడు. వదలుచున్నాడు ఈవేలకానిని వధించిన కాని పత్రులకు స్వేచ్ఛలేదు. ఒకవిధముగా చూచినచో తాను మహాలక్షి. భదంతుడు వేటకాడు. ఫీ ఫీ భదంతుడు వేటకాడు కాదు. ఆయన తన కాచార్యుడు. ఏమి యాయాచార్యత్వము. తన కతని సిద్ధాంతము లిప్పుడు నచ్చుటయేగా? కాదనియే. నిత్యములు. పరమయథార్థములు. బ్రాహ్మణమత సిద్ధాంతములను విశ్వసించినవాడు తనవలెనే ఎవియు నట్టివే యనడా. వాడు మిథ్యాజ్ఞాని. నేను యథార్థజ్ఞాని. ఇంతకు నా కోపమంతయు నెప్పటినుండి వచ్చినది? నేను పుట్టినవోట పుట్టుక బాపండదనుకొనుటవలన వచ్చినది. ఇది బ్రాహ్మణులవిగాద నాలోచించుట యింగులకు. భదంతాచార్యుడు చెప్పినాడు. నే నది విశ్వసించుచున్నాను. ఈ బ్రాహ్మణవధము చేసితీతీరును. ఈ బ్రాహ్మణ జీవతలనిర్మూలించెదను. మరియొకడు చేయునో చేయుడో, నేనే చేసెదను. ఇదివరకు చాలమంది చేయలేదా? చేసిరి. నేనును చేసెదను. ఇదివరకు చేసినదే మరల చేయవలయును. ఇది నా కభిలృప్తి. నాకు, నేను, చేసితీరెదను."

తరువాత పది దినములు గడచెను. మరల పదిమంది వచ్చి నాగభట్టు విడుదలకోసము మహారాజుతో చెప్పిరి. చక్రవర్తి నానాటికి లిగసెను. నాగభట్టు చెరసాలలో వ్యాధిగ్రస్తు డయ్యెను. అతని కుటుంబమంతయు వచ్చి రాజు నభ్యర్థించిరి: 'ప్రభూ మేము రాజద్రోహులము కామని. బ్రాహ్మణులు, సర్వేశ్వరవర్గద్రోహులు. రాజద్రోహులేలకాదు. రాజద్రోహులే యనెను. ప్రభూ నాగభట్టు నుతీయింపనెను. వదలిపెట్టు మరి. వదలిపెట్టనెను. ఈయొక్క బ్రాహ్మణుని చంపినందువలన నీకేమి ప్రయోజనమరి. చక్రవర్తి కాదు సర్వబ్రాహ్మణులను వధింతునెను. నాగభట్టు నుమనుడు ఇరువదియేండ్లవాడు మహారాజు నెదిరించి బ్రాహ్మణులను వధించుట నీచేత కాదనెను. చక్రవర్తి యతనినికూడ కారాగారమున వేయించెను. రెండు నెలలలో తాత మనుమ లిద్దరు కారాగారమునసే మరణించిరి.

భద్రుడు మహారాజుతో మాటాడినాడు మొదట వ్యాధిగ్రస్తుడయ్యెను. నెల నాళ్లు తీసికొనిన తరువాత నందరును నీ భార్యయు కూతురు ధాన్యకటకమునకుండియచ్చటకు పొమ్మని చెప్పిరి. భద్రుడు విన లేదు. నే నిక్ష్వాకులను నమ్మి కొలిచితిని. వారినిధిమననే చనిపోదునని చెప్పెను. నాగభట్టు నతని మనుమడు చనిపోయినాడే భద్రుడును చనిపోయెను.

కడుపునొప్పితో బాధపడుచున్న జనులిప్పుడు సుఖపడవచ్చును!

కడుపులోని బాధలకు మూలకారణం

ఆమ్లాధిక్యతయే, తరచు కడుపులోని బాధలకు మూలమని వైద్యశాస్త్రజ్ఞులు నిర్ధారణ అయినది. అధికమైన ఆమ్లము, జీర్ణశక్తిని తగ్గించును. అది పులిసి జీర్ణం కాకుండా వుండిపోవును. తిన్నది జీర్ణము కాకుండా పేరుకొని వుండుట వలన, కడుపువుబ్బించు వాయువులవల్ల నేగాక, పొట్టయొక్క ప్రక్కలను తినివేయు, ఆమ్లము వల్ల కూడా కడుపునొప్పి వచ్చును. ఆమ్లాధిక్యత మీ కడుపులో కల్లోలపరచే చిహ్నాలు మీలో అనుపడును కనుక, ఈ విధంగా బాధపడుతుంటే జాగ్రత్తగా వుండండి.

ఆజీర్ణము, జకీరము, ఆమ్లము, వాయువు, నుండెమంట, తదితర కడుపులోనిబాధలకు మీరుకూడా గురిఅయితే —ధైర్యంగా వుండండి! మీ కడుపునొప్పిని ఇప్పుడు పోగొట్టుకొనవచ్చును. 'బైసురేటెడ్' మగ్నీషియా 'BISURATED MAGNESIA కడుపునొప్పులకు పూర్తచికిత్స. క్షణాల మీద బాధ ఉపశమనం కలిగిస్తుంది. భోజనానంతరం గాని నొప్పివచ్చినప్పుడు గాని ఒక చెమ్చాడు (లేక 4 లేక 5 బిళ్లలు) 'బైసురేటెడ్' మగ్నీషియాను 'Bisurated' Magnesia కొద్దిగా నీళ్లలో కలిసి పుచ్చుకొన్నచో తక్షణం నొప్పి తగ్గిపోవును. సులభమైన, భద్రమైన 'బైసురేటెడ్' మగ్నీషియా 'Bisurated' Magnesia చికిత్స ప్రపంచమంతటా డాక్టర్లచే సిఫార్సు చేయబడినది.

బైసురేటెడ్ మగ్నీషియా యొక్క ఉపశమింపజేస్తుంది.

కంటరమైన కడుపులోని బాధలకు మూలమైన ఆమ్లాధిక్యతను బైసురేటెడ్ మగ్నీషియా Bisurated Magnesia ముందు తగ్గిస్తుంది. క్షీజల మీద ఈ బాధను తగ్గించే అందరి పదార్థాలు వెంటనే బాధోపశమనం చేయడంతోటే మిగతా పదార్థాలు తమవనికి పూనుకుంటుంది. అతి జాగ్రత్తగా తయారుచేయబడిన దీనిలోని ఒక పదార్థం ఆమ్లాధిక్యత మళ్లీ కలగకుండా చేస్తుంది. దేరొకటి, కడుపులో దుంటపెట్టు ప్రక్కలకు పూర్తి ఉపశమనం కలిగేవరకు వాటిని కాపాడుతుంటుంది. No 1

మామూలు బిస్మాగ్ గుర్తు ప్రస్తుతం యుద్ధకాల ప్యాకింగుగా మార్చబడినది. నీసా కొనే టప్పుడు "బిస్మాగ్" నీలు చెదరకుండా వున్నది లేనిది గమనించండి.

పెద్దది రు. 1/2
చిన్నది రు. 2 4
అక్కన్న పెచ్చు చెల్లింపబడదు.

BISMAG
REGD TRADE MARK

బైసురేటెడ్ మగ్నీషియా (స్లష్టంగా బిస్మాగ్) పొడుము. లేక బిళ్లలు లభించును.

బిస్మాగ్ లిమిటెడ్,
బ్రేడన్‌రోడ్డు, లండన్, ఎస్. 16.



మహామ్స్ పిల్సు

అసలైన దాంపత్య సౌఖ్యమునకు

హానిలేకయే చురుకుగాను, గ్యారంటీగాను పనిచేయును. పిన్నలు పెద్దలుకూడ ఉపయోగింపవచ్చును. సంపూర్ణయౌవనమునకు పదిమాత్రలుగల ఒక పెట్టె చాలును. ఏ వయసులోనైన, యే సమయాన గూడ ఒక మోతాదు అయినప్పటికి అద్భుతంగా గుణమిచ్చును. "మహామ్స్ పిల్స" అనగా – పేరొందిన డాక్టరు మహామ్స్ సైట్ పిల్స – ఈనాడే తీసికొనుట ప్రారంభించి, నిండు యౌవనము దాంపత్యసౌఖ్యము నొందుకు పొందుకూడదు ధర పెట్టె 1-కి రు. 10 పోస్టేజి ప్రత్యేకము. అందరు పెద్దకెమిస్టులవద్ద దొరకును.

ఏజంట్లు: అప్పా అండ్ కో., 286, చైనాబజారురోడ్డు, మద్రాసు

రిక్రూటుమెంటు

బెజవాడ, అసిస్టెంటు టెక్నికల్ రిక్రూటింగు ఆఫీసరుగారు, దిగువవాటిలో రిక్రూటుమెంటుకు క్రింద తెలిసిన పట్టణములకు ఆయాతేదీలలో విచ్చేయుదురు.

1. రాయల్ యిండియన్ నేవీ
2. ఇండియన్ ఆర్మీ
3. ఇండియన్ ఎయిర్ ఫోర్సు

ప్రవేశించినతోడనే మంచిజీతముతోపాటు, భోజనము దుస్తులు నివాసవసతి ఉచితముగా యివ్వబడును.

సందర్శనమునకు అభ్యర్థులు తమవిద్యా తదితర యోగ్యతాపత్రములతో హాజరుకావలెను.

పట్టణము.	సంద్రించు స్థలము.	తేదీ.
నరసారావుపేట	ట్రావెల్స్ బంగాళా	11-8-44
గుంటూరు	,,	12, 13, 14, 15, 16-8-44
సత్తెనపల్లి	,,	17-8-44

ఇండియన్ "స్టార్లో" వజ్రములు

(రిజిస్టర్డు)

ఇంకా ఇతర వజ్రములుగూడ దొరకును.

	నైజు			రేట్లు		
¼ అంక్ 1	నైజు		100 వాడ	45	0	0
½ అంక్ 3	,,		100 ,,	35	0	0
2½ అంక్ 5	,,		100 ,,	30	0	0
4 అంక్ 5	,,		100 ,,	25	0	0
6 అంక్ 7	,,		100 ,,	20	0	0
8-9 అంక్ 10	,,		100 ,,	18	0	0
11 to 20	,,		100 ,,	17	0	0

ఒకటాంపులు ఆర్డరుచేసి నమూనా చిక్కించుకొనుడు

వివరములకు:— **యస్. జె. సుబ్రమణ్యశెట్టి,**

మర్చంటు, సగలువ్యాపారి, పెద్దబజారు, తిరుచినాపల్లి.

మా మద్రాసు బ్రాంచి అడ్రెసులో మార్పును గమనింపుడు.

లక్ష్మి యిన్సూరెన్సుకంపెనీ, లిమిటెడ్.

హెడ్డాఫీసు: లాహోర్.

విశ్వాసమును పురిగొల్పు అంకెలు

1943 లో క్రొత్త వ్యాపారము 2 కోట్ల 20 లక్షలకు పైగా.

(గత సాలులోకంటె దాదాపు ఒకకోటి హెచ్చింది.)

అమలులో నున్న వ్యాపారం 10-1/4 కోట్లు పైగా

మొత్తం ఆస్తులు ,, 2-1/2 ,,

జీవిత ఫండ్ ,, 2-1/3 ,,

ఇండియా అంతటా బ్రాంచీలు కలవు.

మా ఎక్స్‌ప్రెస్ స్కీము గురించి వివరాలు తెలుసుకోండి.

సి. ఆర్. శేషా, ఎం. ఏ., బ్రాంచిమేనేజరు:

లక్ష్మి యిన్సూరెన్సుకంపెనీ, లిమిటెడ్.

4/105, ఆర్మీనియర్ వీధి, మదరాసు.

సిరా పలుక్ పేటెంటు బెగులరు

క్విక్ డ్రై

సిబ్బుకాగితమును తాకగానే వాలయు స్వదేశీసిరాలలో ఐడియేస్ష్టమైనది.

ఆఫీసుఉపయోగమునకును, తయారుచేయుమాత్రపు పెంటన్ పేనాలకును

తెలిఫోను 3581

పైలట్ బ్రదర్సు

నెం. 8, లక్కుదాసువీధి, పి. టి. మదరాసు.

కాలిసీసాలు, వాసన ద్రవ్యములు, కొక్కులును అమ్మబడును.

శతమూలికాదితైలమ్ & లోహభస్మసిందూరము

సమస్త సుఖవ్యాధులకు రామబాణౌషధము.

స్త్రీల ఋతుశూలలు, కుసుమరోగములను మాన్పును.

ఆంధ్రదేశమంతటా మా బ్రాంచీలు కలవు.

శాస్త్రీయమైన 202 ఆయుర్వేదౌషధములు విక్రయమునకు దొరకును.

శ్రీ భుజంగరావైద్యశాల, తాళ్లరేవు, తూర్పుగోదావరి

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘం

కార్యవర్గ సమావేశం

పై సమావేశం గతేతి 30 వ తేదీ దిగ్విజయ సమాజగృహంలో శ్రీ గాడిచెర్ల హరిసర్వోత్తమరావుగారి అధ్యక్షతను జరిగినది. చాలామంది సభ్యులు, గ్రంథాలయ ప్రతినిధులు విచ్చేశారు. స్వర్గీయ ఆచార్య పి. సి. రాయి. కోరుకొండ లింగమూర్తిగార్ల మరణములకు సానుభూతి వెలిబుచ్చబడెను. రవ దక్షిణభారత వయోజనవిద్యామహాసభ ఆంధ్రదేశమున జరుపుట కాహ్వానింపబడెను. జాతీయ కేంద్రగ్రంథాలయ మువారికి యీ సంఘప్రచురణలు ఉచితంగా పంపుటకు తీర్మానించబడెను. 26 వ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభ శాఖాసభలు ఆగస్టు 24-25-26 తేదీలను సింగరేణిలో జరుపుటకు నిర్ణయించుచూ, యీనెల 27 వ తేదీన కొత్తగూడెంలో జరుగు సభకు ఆహ్వానము పంపుట తీర్మానించబడెను. 25 వ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభ శాఖాసభలు ఆగస్టు 24-25-26 తేదీలను సింగరేణిలో జరుపుటకు నిర్ణయించుచూ, యీనెల 27 వ తేదీన కొత్తగూడెంలో జరుగు సభకు ఆహ్వానము పంపుట తీర్మానించబడెను.

మహాసభాధ్యక్షులు

శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు బి. ఏ. ఎల్. ఎల్. బి.

ప్రారంభకులు—శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారు బి. ఏ. బి ఎల్.

వయోజనవిద్యాశాఖ

అధ్యక్షులు—శ్రీ గాడిచెర్ల హరిసర్వోత్తమరావుగారు.

కార్యదర్శి—వి. గోపాలకృష్ణయ్యగారు.

ప్రచారశాఖ

అధ్యక్షులు—శ్రీ బిరుదు వెంకటశేషయ్యగారు, శ్రీ మల్లెల శ్రీరామమూర్తిగారు.

సాంకేతికశాఖ—శ్రీ యస్. బి. సచ్చిదానందంగారు.

కార్యదర్శి—కోటయ్యగారు నెల్లూరు. ఆం. దే. గ్రం. సంఘచరిత్ర వ్రాయుటకు ఉపసంఘ మేర్పరుపబడెను. యుద్ధానంతర విద్యాప్రణాళికలో మద్రాస్ ప్రభుత్వము వారివద్దకు గ్రంథాలయోద్యమ అభివృద్ధి విషయమై నివేదిక సమర్పించుటకు రాయబార వర్గముగా శ్రీ గాడిచెర్ల హరిసర్వోత్తమరావు, మల్లెల శ్రీరామమూర్తి, పూటూరు జయరామదాస్, వి. గోపాలకృష్ణయ్యగార్లు నియమింపబడిరి. ఇండియన్ లైబ్రరి అసోసియేషనువారి లేఖలు చదువబడి తీర్మానములు చేయబడెను. వచ్చిన సభ్యులకు గ్రంథాలయ ప్రతినిధులకు బెజవాడ సిటి లైబ్రరి అసోసియేషను సెక్రటరి మల్లెల శ్రీరామమూర్తిగారు అల్పాహారం విందొసగిరి.

బహిరంగసభ

సాయంత్రము 7గం నుంచి నగరగ్రంథాలయసంఘయాజమాన్యాన శ్రీభ్రమరాంబా మల్లేశ్వర గ్రంథాలయంలో బహిరంగసభ శ్రీమాలేపల్లి రామచంద్రకవిగారి అధ్యక్షతను జరిగెను. శ్రీయుతులు గాడిచెర్ల హరిసర్వోత్తమరావు, పి. కొండారెడ్డి, వావిలాల గోపాలకృష్ణయ్య, మల్లెల శ్రీరామమూర్తి, కోదాటి నారాయణరావు, పాతూరి నాగభూషణంగారు గ్రంథాలయోద్యమం-శిక్షణ-నిర్వహణ విషయములపై ఉపన్యసించిరి. కార్యదర్శి శ్రీ రామమూర్తివందనములతో సభ ముగింపబడెను.

మద్రాసు ప్రెసిడెన్సీ పోస్టుమేన్ అండ్ లోయర్ గ్రేడు పనివారల యూనియను

పై మహాసభ తెనాలిలో ఆగస్టు 12, 13. తే క్రొత్తచేట మునిసిపల్ బాలికా పాఠశాలలో శ్రీ గద్దె రంగయ్యనాయుడు ఎం. ఎల్. ఏ. గారి అధ్యక్షతను జరుగుననియు, ప్రతినిధులందరు సదరు మహాసభకు తప్పక రావలెననియు ప్రతినిధులకు ప్రత్యేక వసతులు ఏర్పరచబడుననియు ఆహ్వాన సంఘాధ్యక్షులు జనాబ్ అబ్దుల్ వాహాబ్ సాహెబ్ గారు తెలియజేయుచున్నారు.

శ్రీ కవికోకిల దువ్వూరి రామిరెడ్డిగారికి సన్మానము

గుంటూరులో 13 తే ఆదివారము సాయంత్రము మునిసిపల్ లైబ్రరిలో శ్రీ కె. వి. గోపాలస్వామినాయుడుగారి అధ్యక్షతను శ్రీ కవికోకిల దువ్వూరి రామిరెడ్డిగారికి సన్మానము జరుగును.

పి. కొండారెడ్డి

నాటకప్రదర్శనం

మద్రాసు-చిత్రవాణి పత్రికాధిపతులగు పెద్దిబోయిన ప్రసాదరావుగారిచేత రచియింపబడిన "మాయాలోకం" అనే నాటకం, 24-7-44 న తిరువూరు శ్రీలక్ష్మి విలాసహాలులోనూ, 27-7-44 న కంపలగూడెం శ్రీసత్యనారాయణ మెమోరియల్ హాలులోనూ ప్రదర్శింపబడింది. నటీనటులు చక్కగా నటించారు.

రైతుసేవకుని అరెస్టు

గన్నవరం, ఆగస్టు 2: గన్నవరం తాలూకా రైతుసంఘ అధ్యక్షులగు అట్లూరి శ్రీమన్నారాయణగారిని నిన్న డిఫెన్సు రూల్సుక్రింద అరెస్టుచేసిరి.

ధాన్యసేకరణ

జూలై 30 వ తేదీన గుంటూరులో శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారి అధ్యక్షతను జరిగిన గుంటూరుజిల్లా సేల్స్ సొసైటీలు జిల్లా మార్కెటింగు ఫెడరేషను ప్రతినిధుల సమావేశము వారి తీర్మానం ప్రకారం రిక్విజిషను విధానములోని లోపాలు ధరల నిర్ణయమును గురించి జిల్లా రైతుల తరపున ప్రభుత్వమునకు పంపబడిన మెమోరాండములోని ముఖ్యమైన కోర్కెలీ క్రింద నుదాహరింపబడినవి. వివిధ జిల్లాలు తాలూకా సంఘాలు కో ఆపరేటివు సొసైటీలు, ప్రజాసంస్థలు రైతులయొక్క న్యాయమైన యీకోర్కెలను బరిపర్చగోరెదము.

166 పౌనుల వడ్లబస్తా కనీసపు ధరరు 12 లండవలెను. యిప్పటి బియ్యపు గరిష్ఠధరల ననుసరించి బియ్యముగా యిచ్చినందున రైతులకు ధాన్యం బస్తా 1 కి కంట్రోలు రేటు రు 11-1-0 కాక రు 11-11-6 కు గిట్టుబాటు అయి వున్నది. కాన కనీసము వడ్లకు బియ్యపు గరిష్ఠధరల ననుసరించి బియ్యముగా యిచ్చినందున రైతులకు ధాన్యం బస్తా 1 కి కంట్రోలు రేటు రు 11-1-0 కాక రు 11-11-6 కు గిట్టుబాటు అయి వున్నది. కాన కనీసము వడ్లకు బియ్యపు గరిష్ఠధరల కనుగుణంగా బస్తాకు రు 11-12-0 ల నిర్ణయించవలయును. సాధ్యమైనంతవరకు పర్చేజు ఆఫీసర్లు రైతులు వారి సంఘాలనుండి ధాన్యాన్ని సేకరించి వారి సహకారముతో రిక్విజిషను చేయవలసిందిగా ఉన్న రిసర్వ్ బోర్డు ఆర్డర్సుకు వ్యతిరేకంగా ఉద్యోగస్థులు చేయుటను ఆపివేయాలి.

14-7-44 న ప్రభుత్వపుప్రకటన బియ్యము నిచ్చు నపేక్షకారం రైతులనుండి తొలగించి వైనపర్చేజు ఆఫీసర్లకు యిచ్చుటను ఖండించుచూ సదరు ఆర్డర్సు రైతులకు నష్టంగాన ఉపసంహరించుకోవలయును. జిల్లా కో ఆపరేటివు మార్కెటింగు ఫెడరేషను, సేల్స్ సొసైటీల ద్వారాగా బియ్యమును అధికారులు తీసికొని మధ్యవర్తుల లాభాలను బ్లాకుమార్కెటును అరికట్టాలి.

రైతుల ధాన్యపుకొట్టుల దగ్గరనే వడ్లు మిల్లుదారుగాని, ఉద్యోగస్థులుగాని పరీక్షించి ధరలు నిర్ణయించవలెను. మిల్లులకు తోలుకొనిపోయినప్పుడు సరకు బాగాలేదను సెపతోడ మిల్లువారు ధరలకోతలను అంగీకరించగూడదు. రైతుదగ్గర నుండి తీసుకొన్న సరకుకు మిల్లువారుగాని ఆఫీసర్లుగాని చిటీలు యివ్వవలయును.

మిల్లులకు జిల్లాలో గ్రామాల విభజించి రైతులను సదరు మిల్లులకు తోలవలసిందిగా నిర్బంధించుట మానివేసి అందుకు బదులుగా, రైస్‌మిలులు, ప్రభుత్వము, సహకారసంఘములకు యిప్పించి బియ్యమునే ప్రభుత్వము తీసికొని యిప్పటి బ్లాకు మార్కెటును తగ్గించాలి. అప్పుడే అటు రైతులకు ప్రజలకు న్యాయం జరుగును. మిల్లింగు చార్జీ బస్తా 1-కి రు 0-6-0 నిర్ణయించాలి.

మూల్పూరు లక్ష్మయ్య,

రైతులకు హానికరం

గత మాసములోజులనుంచి వర్షాధిక్యత చేతను, ప్రభుత్వపు రిక్విజిషన్ తిహాశీలు దారుల రిక్విజిషన్ విధానముల వలనను రైతులకు ఆర్థికముగా కలిగిన నష్టము లెక్కింపజాలము. యిది యిట్లుండ ఇప్పుడు గుంటూరుజిల్లాలో అధికారులచే ప్రవేశపెట్టబడిన 'జోనల్ సిస్టమ్' సామాన్యపౌర సత్వపు హక్కులకే భంగకరము. యీ విధానము వలన రైతులు తమధాన్యమును తమయిష్టమువచ్చిన ఫ్యాక్టరీకి విక్రయించుకొను హక్కులేకుండా పోవుచున్నది. (అధికారులచే నిర్ణయింపబడిన ఫ్యాక్టరీలకే రైతులు తమ ధాన్యమును అమ్ముకొనవలెనట) అనగా రైతులు తమకు అందుబాటులోనున్న ఫ్యాక్టరీలకు తమ ధాన్యమును అమ్ముకొని సరియైనధరను పొందుటకు వీలులేకుండా పోవుచున్నది. యీ నిర్ణయమువలన రైతులకు డబ్బు అవసరమై ధాన్యమును అమ్ముకొనవలసి వచ్చినపుడు అధికార్లచే నిర్ణయింపబడిన ఫ్యాక్టరీకే అమ్ముకొనుటకు వెళ్లినచో ఫ్యాక్టరీదారులు తమకు ధాన్యము ప్రస్తుతము అవసరములేదనియు, తమకు ధాన్యము నిల్వయున్నదనియు, ఆ ధాన్యము విడుదల యైనతరువాతనే కొనెద మనియు తెల్పుచున్నారు.

అప్పుడు రైతులు ధనావసరముచే కంట్రోలు రేటుకంటే తక్కువధరకే తమ ధాన్యమును అమ్ముకొనవలసి వచ్చుచున్నది. యిదియునుంగాక యీ జోనల్ సిస్టమ్‌లో అధికారులు గ్రామాదులను ఫ్యాక్టరీలకు పంపిణీచేయునపుడు అన్ని గ్రామాల రైతులకు ఒకేసర వచ్చునట్లు చూడలేదు. అధికార్ల యీ నిర్ణయము ప్రకారము తమ గ్రామముల సమీపములో ఫ్యాక్టరీలు ఉన్నప్పటికిని దూరపు ఫ్యాక్టరీలకు తమ ధాన్యమును అమ్ముకొనవలసి వచ్చుచున్నది. (ఉ-దుగ్గిరాల, ఈమని, యడ్లపల్లి వగైరా గ్రామాలలో ఫ్యాక్టరీలు ఉన్నప్పటికిని ఈ గ్రామరైతులు షుమారు 20 మైళ్లు దూరములోనున్న గుంటూరు ఫ్యాక్టరీలకే తమ ధాన్యము అమ్ముకొనవలసి వచ్చుచున్నది.) కనుక అధికార్లు రైతులయొక్క పౌరసత్వపు హక్కులకే భంగకరమగునట్టియు, ఆర్థికముగా నష్టదాయకమగునట్టియు యీ జోనల్ సిస్టమును ఉపసంహరించుకొన అధికారులను కోరుచున్నాను.

అంచే జగన్మోహన్ రావు,

బోదవ్యాధికి

ఇంతవరకు సరియైన కుదిరికలేనందున రోగులు నిరాశపరులై యున్నారు. తత్వమును బాగుచేసి, కుదుర్చు నొక నూతనవైద్యముచే ఈ వ్యాధిని పూర్తిగా కుదుర్చగలుగుచున్నాము. ఇంతవరకు 5 సం॥లలోపు కేసులువాపు మినుకులుకుండ కుదుర్చబడినవి.

ఖండవల్లి రాజారావు,

శ్రీ రమణవైద్యాలయము,

వేణుగోపాలస్వామివీధి, నిడదవోలు.

స్త్రీలు పురుషులను ఎట్లు వశపర్చుకొందురు

పురుషులు తమతోటివారి ఆదరణ ఎట్లు బడయగలరు

మీ కాలేయమునుంచి ప్రేగులలోనికి అనుదినము రెండుపింట్ల పైత్యరసము స్రవించునచో, మీరు తినిన ఆహారము మీ ప్రేగులలో కుళ్లిపోవును. ఇది మీ శరీరమునంతను చెరచును. మీ నాలుక, చర్మము పచ్చ పడును. మొటిమలు లేచును. కాంతివిహీనమైన కళ్లు. శ్వాస వాసనవేయును. రుచి తప్పును. అపానవాయువు ఉద్భవించును. తలతిరుగుడు. తలనొప్పి మొదలగునవి ప్రాప్తించును. మీరు చూచుటకసహ్యముగాను, దుర్వాసన వేయును. దీర్ఘలోపనాతత్పరులగుదురు. ప్రతివారు మీ వద్ద నుంచి వెళ్లిపోదలంతురు.

విరేచనకారులు పనిచేయవు. యేలన అవి ప్రేగులకొసలను మాత్రము కదల్చును. అది మీలో కుళ్లిన కల్మషమును బోగొట్టదు.

పైత్యరసముయొక్క ప్రవాహమే యీ కుళ్లిన కల్మషమును పోగొట్టును. ఈ పైత్యరసమును ఎక్కువగా స్రవింపజేయు హానిరహితమైన మూలికల ఔషధమే కార్టర్సు లిటిల్ లివర్ పిల్సు. కార్టర్సులో రసభస్మము లేదు. హానిరహితమయిన మూలికలసారమే గలదు. మీరు మీ అందమును తిరిగి సంపాదించుకొనవలెనన్న కార్టర్సు లిటిల్ లివర్ పిల్సును. నేటినుంచి ఆ విధానము ననుసరించి పేవించుడు.

CARTER 40 M

వేజీలు 1168 **వస్తుగుణప్రకాశిక** వెల 5-0-0

ఆయుర్వేదభూషణ, వేటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికల పేర్లను తెలుపువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు, నవీనవైద్యకమతము ననుసరించి గుణములు అనికర్షింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర వైబుస్టేషను పేరు తెలుపునెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతి పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసేది.

బియ్యం, పిండి మిల్లు యజమానులకు!

యెమెరీ వాడుకదారులందరికి

"అలిరాక్సు" సింథెటిక్ యెమెరీ

"అలిరాక్సు" నరిదైన యెమెరీ

తయారుచేయువారు:—E. K. Dickins, Shevaroy Bauxite Mines, Yercaud P.O.

ఇది మొదటి తరగతి యిండియన్ ప్రాడక్టు. విదేశములనుండి దిగుమతి చేయబడుచున్న ఉత్కృష్టతరగతి యెమెరీకంటె శ్రేష్ఠమయినదిగా కాకున్నను, దానితో సమానమయినదిగ పరిగణింపబడినది. ఇతర మీ యిమిటేషన్ యెమెరీకన్నను మిక్కిలి మేలైనది.

"అలిరాక్సు" ఇండియాగవర్నమెంటు నష్టయి డిపార్టుమెంటువారిచే ఆమోదింపబడినది. సదరు డిపార్టుమెంటుకును, ఇండియన్ రైల్వేలకును పైజూరిశాఖవారికి నష్టయి చేయబడుచున్నది. ఇతర వివరములకు:

M/s. GORDON, WOODROFFE & CO., (MADRAS) Ltd.

P. B. No. 42, : : MADRAS.

ఎందుకు బాధపడెదరు?

"రిమి" ఔషధములు వాడుడు.

1. 'పైరెక్సిల్' మలేరియాకును (పైఫాయిడ్ జ్వరపు) అన్నిజ్వరములకును.
2. 'పి. ఎస్. ఆర్ 3.' బ్రమునకు, ఫటుక్వేమునకు.
3. 'అమియోపిల్' పాండురోగమునకు, రక్తక్షీణతకు.
4. 'కోలోకిల్' అన్నివిధములగు నొప్పులను తక్షణము నివారించుటకు.

ఇతర వివరములు కోరిన పంపబడును.

ది రిసెర్చి ఇండియన్ మెడికల్ ఇన్‌స్టిట్యూట్ లిమిటెడ్.

103, ఆర్మీనియన్ వీధి, జి. టి, మద్రాసు.

ఇది మీరు న్ను కావచ్చును!

మీరు మెట్రిక్యులేషన్‌గాని, దానికి సమానమైన పరీక్షగాని ప్యాసయియున్నయెడల, మీ ప్రస్తుత వుద్యోగం మానుకొని యితనివలె వుండవచ్చును. రాయల్ యిండియన్ నేవీలో పూచీ, బాధ్యతగల ఒక గుమాస్తాపనిలో చేరుడు. ఆర్. ఐ. ఎన్. లో రైటర్లకు ప్రారంభవేతనము నెలకు రు 60/- లు యివ్వబడును. శక్తిసామర్థ్యములుగలవారు ప్రమోషనుపొందుటకు వారికి చాల అవకాశములు కలవు. వయోపరిమితి 17½ మొదలు 30 సం॥ లు. ఆర్. ఐ. ఎన్. కీర్తివహించుచు గొప్ప భవిష్యత్తుగల స్థానమును పొందును. కావున దానిలో నేడే చేరండి. సమీపమునగల రిక్రూటింగు ఆఫీసుకు వ్రాయండి.

★ ఆర్.ఐ.ఎన్.లో రైటరుగా చేరినవారికి ప్రారంభజీతము నెలకు రు 60/- లున్ను నెలకు రు 3/- ల డెఫర్డు జీతమున్ను యివ్వబడును. దీనికితోడు నివాసవసతి, రేషనులు, బట్టలు, వైద్యసౌకర్యములు ఉచితంగా యివ్వబడును. ఇంకా ధారాళమైన శలవు సౌకర్యములు, అదనపు అలవెన్సులు కలవు.

R·I·N

India's Navy

రైటర్లు దిగువ పనులను నేర్చుకొందురు . . .

టైపురైటింగు, ఫైలింగు, వుత్తరాలువ్రాయుట, పంపుట మొదలైన పనులతోపాటు సెక్రటేరియల్ పనులు • అన్నిరకముల స్టోరుల గురించిన లెక్కలపని • క్యాషియర్ పనులు, నావకంపెనీలకుబ్బు వెల్లించుట, లెక్కలువ్రాయుట • రికార్డులను నిర్వహించుట • ఆర్. ఐ. ఎన్. లో వివరించిన శిక్షణ కుంకులముగా నౌకాపట్టము • కోడులను నిర్వహించుట • పిట్టలు, రైఫులు వుపయోగించుట • తెడ్డులతోను, తెరచాపలతోను బోటులు నడపుట • విషవాయునివారక సాధనములు • ప్రథమ చికిత్స.

దిగువ తెలిపిన యే రిక్రూటింగు ఆఫీసుకైనా నేడే వ్రాయుడు:

మదరాసు:—పుదుపేట లైన్సు, మౌంటురోడ్ పోస్టు ఆఫీసు..

బెజవాడ:—బందరురోడు.

బెంగుళూరు:- కబ్బన్‌రోడు.

విశాఖపట్టణము:—ఆంధ్ర ఇంజనీరింగు వర్క్సు బిల్డింగ్సు, విశాఖపట్టణము (వాల్తేరు రైల్వేస్టేషన్).

AAA 614.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.